TIMES OF VARTHA (07-12-23)f_times of varha main (13-2).qxd 12/7/2023 5:45 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | గురువారం, 07 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 154 | పేజీలు 08 | వెల : 6/-




## ముఖ్యమంత్రిగా నేడు

# రేవంత్‌రెడ్డి ప్రమాణం

**హైదరాబాద్,డిసెంబర్6 :** తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణం చేయనున్నారు. ఎల్బీ స్టేడియం వేదికగా ఆయన మధ్యాహ్నం ఒంటిగంటా నాలుగు నిముషాలకు ప్రమాణం చేయనున్నారు. గవర్నర్ తమిళసై ఆయనతో ప్రమణాం చేయిస్తారు. ఈ మేరకు ఎల్బీ స్టేడియంలో భారీగా ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను సిఎస్ శాంతికుమారి, పోలీస్ అధికారులు పరిశీలించారు. రేవంత్ పేరును కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసిన దరిమిలా దివంతగ వైఎస్ సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ..ఎల్బీ స్టేడియంలో ప్రమాణం చేయబోతున్నారు. అలాగే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం చేయబోతున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో మలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేయబోతున్నారు. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేసారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ,ప్రియాంక గాంధీ, సోనియా తదితరులను కలిసి ప్రమాణస్వీకారానికి ఆహ్వానించారు. సోమవారం జరిగిన సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు చెప్పిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న అధిష్ఠానం రేవంత్‌ను సీఎల్పీ నేతగా ఎంపిక చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ దిల్లీలో ప్రకటించారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని జోరుగా ప్రచారం జరిగినప్పటికీ, కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో కొంత ప్రతిష్టంభన కొనసాగుతూ వచ్చింది. గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో సమావేశమైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా సీఎల్పీ ఎంపిక నిర్ణయాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు అప్పగిస్తూ సోమవారం ఏక వాక్య తీర్మానం చేశారు. దీన్ని భట్టి విక్రమార్క, సీతక్కతోపాటు పలువురు ఎమ్మెల్యేలు బలపరిచారు. సీఎల్పీ తీర్మానాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అధిష్ఠానానికి చేరవేశారు. దీనిపై మంగళవారం సుదీర్ఘంగా చర్చించిన అగ్రనేతలు రేవంత్‌ను సీఎంగా ఎంపిక చేశారు. మంత్రివర్గంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. దీనిపై చర్చించేందుకు రేవంత్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఢిల్లీకి రావాలని సూచించింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. అంచెలంచెలుగా రాజకీయంగా ఎదిగిన రేవంత్ రెడ్డి అనతికాలంలోనే సిఎం కాబోతున్నారు. తక్కువ కాలంలో రాజకీయంగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించబోతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ సభాపక్ష నేత రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. అయితే ప్రమాణ స్వీకారం సమయంలో స్వల్ప మార్పు జరిగింది. ఉదయం 10.28 నిమిషాలకు ప్రమాణం చేయాలని ముందుగా నిర్ణయించగా దానిని మధ్యాహ్నం 1.04 నిమిషాలకు మార్చారు. ఈ విషయాన్ని పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక

మిగతా 3లో..

- మధ్యాహ్నం 1.04 నముషాలకు ప్రమాణ కార్యక్రమం
- ప్రమాణస్వీకారం అనంతరం ఆరు గ్యారెంటీలపై సంతకం
- ఎల్బీ స్టేడియంలో ప్రమాణానికి భారీగా ఏర్పాట్లు
- కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు, పలువురు సిఎంలకు ఆహ్వానాలు
- మాజీ సిఎం చంద్రబాబు నాయుడకు కూడా ఆహ్వానం
- కోదండరామ్ సహా మేధావులకు ఆహ్వానాలు
- అమలరుల కుటుంబాలకు ప్రత్యేక పిలుపు

## ప్రజల్లో ఉందాం..

# ఫైట్ చేద్దాం..



**కార్యకర్తలకు కేసీఆర్ పిలుపు**

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూసి ఎవరూ నిరుత్సాహపడొద్దు.. మరింత పట్టుదలతో పని చేసి, పార్టీని బలోపేతం చేద్దామంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ పార్టీ నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'ప్రజల్లో ఉందాం..ఫైట్ చేద్దాం' అంటూ ఆయన వారికి దిశా నిర్దేశం చేశారు. గజ్వేల్‌కు దగ్గర్లోని ఎర్రవెల్లిలోగల కేసీఆర్ ఫాంహౌస్‌కు బుధవారం ఆయన స్వగ్రామమైన చింతమడక నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలొచ్చారు. వారందరూ కేసీఆర్‌ను చూడగానే 'కేసీఆర్ జిందాబాద్.. జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతోపాటు పలువురు నేతలు, ముఖ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విప్లవాల గడ్డ భువనగిరి

7లో..

- ప్రత్యేక తెలంగాణ స్వాభిమానానికి ప్రతీక ప్రజల ఆకాంక్ష
- మలిదశ భువనగిరి తెలంగాణ ఉద్యమకారులను మరచిన తెలంగాణ ప్రభుత్వం
- పెద్దమనుషుల ఒప్పందానికి ఆంధ్రులు అమలు చేయక పోవడంతోనే తెలంగాణ ప్రాంత అన్ని వర్గాలలో అసంతృప్తి
- ప్రజల ఆకాంక్షలతోనే పుట్టుకొచ్చిన ప్రజా ఉద్యమం ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం
- 2013 జూలై 31న కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రకటన
- సమైక్యాంధ్ర ఉద్యమం మళ్లీ రగిలింది అంతరించిపోయింది.

# తుఫాన్‌తో అతలాకుతలం



- తీవ్రంగా నష్టపోయిన పంటలు
- పొంగుతున్న వాగులు, వంకలు, ప్రాజెక్టులు
- దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి : బాధిత రైతులు
- పాణాలకు తెగించి..వాగు దాటిన ఉపాధ్యాయుడు

# పివోకే ఎప్పటికీ మనదే



- నెహ్రూ తప్పిదాల వల్లనే కోల్పోయాం
- లోక్‌సభలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,డిసెంబర్6 :** గత పాలకులు చేసిన తప్పిదం కారణంగా పాక్ అక్మిత కాశ్మీర్ భారత్‌లో బగం కాలేక పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ పీఓకే పై సంచలన ప్రకటన చేశారు. అది భారతదేశానికి చెందిందేనని ఆయన లోక్‌సభలో తేల్చి చెప్పారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కారణంగా జమ్మకశ్మీర్ రెండు తప్పుల్ని చవిచూసిందని పేర్కొన్నారు. ఒకవేళ నెహ్రూ సరైన చర్యలు తీసుకొని ఉండుంటే.. పీఓకే ఇప్పుడు భారత్‌లో భాగమై ఉండేదని, ఇదొక చారిత్రాత్మక తప్పిదని సభలో ఉద్ఘాటించారు. రెండు పొరపాట్ల కారణంగా జమ్ముకశ్మీర్ తీవ్రంగా నష్టపోయింది. మొదటిది.. పాక్‌తో యుద్ధంలో మన సైన్యం గెలుస్తున్నప్పుడు 'కాల్పుల విరమణ' విధించడం. ఒకవేళ మరో మూడు రోజుల పాటు ఆ యుద్ధాన్ని కొనసాగించి, ఆ తర్వాత సీజ్ ఫైర్‌కి పిలుపునిచ్చి ఉంటే.. పీఓకే మన దేశంలో భాగమై ఉండేది. ఇక రెండోది.. మన అంతర్గత సమస్యను ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకెళ్లడం అని అమిత్ షా అన్నారు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద సంఘటనలు చోటు చేసుకోకుండా చేయాలని భారత ప్రభుత్వం యోచిస్తోందని, 2026 నాటికల్లా ఆ విషయంలో విజయం సాధిస్తామని చెప్పారు. ఇదే సమయంలో.. జమ్ముకశ్మీర్ రిజర్వేషన్ (సవరణ), జమ్ముకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లులను లోక్‌సభలో ఆమోదం కోసం పంపబడ్డాయని అమిత్ షా స్పష్టం చేశారు. జమ్ము కశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లు-2023, జమ్ము కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2023పై పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రసంగించారు. అన్యాయం జరిగిన వారికి న్యాయం చేకూర్చడానికి మాత్రమే ఈ బిల్లులను తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు. అణగారిని వారిని పైకి

మిగతా 3లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
07-12-2023
2

## వైభవంగా రథోత్సవ వేడుకలు - అగ్నిగుండల మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి ఘట్టం బుధవారం ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఇసన్న పల్లి - రామారెడ్డి పురవీధుల గుండా బాజ బజంత్రిలతోని ఉత్సవ విగ్రహాన్ని రథోత్సవం పై ఊరేగింపు కొనసాగించారు. భక్తులు రథాన్ని పట్టి లాగారు. ఇందులో భాగంగా పోలీస్ సిబ్బంది అడుగడుగున భారీ బందోబస్తు నిర్వహిస్తూ రథోత్సవ వేడుకలను దిగ్విజయంగా పూర్తి చేశారు. రథోత్సవం ఆలయానికి చేరుకోగానే అగ్నిగుండం చుట్టూ వీరశైవులు వేదమంత్రాలతో తమదైన శైలిలో దండకాలు వేస్తూ పూర్ణాహుతి , పూర్ణకుంభం పూజలు నిర్వహించారు అగ్ని దేవుడిని తమ ఆదీనంలోకి బందనం వేశారు. మహేశ్వర స్వామిజీ ని ప్రత్యేక పందిరి వేసి అందులో కూర్చోబెట్టారు. అగ్ని గుండాలు తిలకించేందుకు గత 30 సంవత్సరాలుగా ఎక్కడి లేని విధంగా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు ప్రభు స్వామి, వీరశైవులు అగ్ని గుండం చుట్టూ చుట్లు తిరిగి వేదమంత్రాల సాక్షిగా భగభగ మండే నిప్పురవ్వల పై ప్రభు స్వామి ఆధ్వర్యంలో భక్తులు నడుచుకుంటూ వెళ్లారు. అనంతరం గర్భగుడిలోకి ఉత్సవ మూర్తిని తీసుకెళ్లారు. అనంతరం స్వామీజీ ప్రవచనాలు భక్తులకు వినిపించారు భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. పరిసమాప్తి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు , ధర్మకర్తల మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ సురేందర్, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు, ఇరు గ్రామాల సర్పంచులు , ఉపసర్పంచులు , వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## తలమడ్ల గ్రామంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ యాదవ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ నర్మాల రాజు,సొసైటీ డైరెక్టర్ సావుసాని శివ కుమార్,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గడ్డం గంగారం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.శ్రావణ్ రెడ్డి, నాయకులు సురేష్, సంపత్ రెడ్డి,గ్రామ బిజెపి అధ్యక్షులు కమ్మరి దుర్గేష్, బంజర స్వామి, కారోబార్ కుర్ర సుజన్,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు చిట్యాల ప్రవీణ్,అంబేద్కర్ సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి వీడ్కోలు



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట మండలం తలమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి, బదిలీపై ఎల్లారెడ్డి మండల కేంద్రానికి వెళ్లిన ప్రధానోపాధ్యాయులు పంచ అంజల్ రెడ్డిని గ్రామ పెద్దలు బుదవారం వీడ్కోలు సమావేశము ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సావుసాని యాదవ రెడ్డి, ఎంపీటీసీ నర్మాల రాజు, గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ నముండ్ల స్వామి, సొసైటీ డైరెక్టర్ సావుసాని శివ కుమార్, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎర్రవాటి భాస్కర్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ బృందము, గ్రామ పెద్దలు అల్లే నర్సింలు, ముఖం నర్సింలు, శ్రావణ్ రెడ్డి, గడ్డం గంగారం, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బస్వాపూర్ యువకులు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామ బిజెపి ఇన్చార్జ్ గంగాధరి రామచంద్ర ఆధ్వర్యంలో గ్రామ యువకులు బిజెపి లోనికి చేరారు. బుధవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి వారికి కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అవినీతి రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా సమాజ అభివృద్ధికై పనిచేస్తున్న ఎమ్మెల్యే సిద్ధాంతాలకు ఆకర్షత్తులై బిజెపిలో చేరినట్లు యువకులు తెలిపారు.

# అర్హులైన రైతులందరికీ రూ. లక్ష రుణమాఫీ వర్తించేలా చూడాలి




**జిల్లా పరిషత్ సమావేశంలో జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్రావు**

**పాల్గొన్న అదనపు కలెక్టర్ చిత్రమిశ్రా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రైతాంగ ప్రయోజనాలను కాపాడడమే పరమావధిగా వివిధ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్రావు సూచించారు. బుధవారం జెడ్పి చైర్మన్ అధ్యక్షతన జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా తదితరులు పాల్గొన్నారు. ఎజెండాలోని వివిధ అంశాలపై చర్చ జరుగగా, వ్యవసాయ, అనుబంధ శాఖల పనితీరుపై ముందుగా సమీక్షించారు. రైతులకు రుణమాఫీ చేయాలని సభ్యులు కోరగా, అర్హులైన వారందరికీ రూ. లక్ష రుణమాఫీ ద్వారా ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాలని సంబంధిత వ్యవసాయ అధికారులతో పాటు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ను జెడ్పి చైర్మన్ విఠల్రావు సూచించారు. కాగా, ఈసారి ఖరీఫ్ లో జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలలో వరి పంట సాగు చేయగా, 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని పౌరసరఫరాల శాఖ అధికారులు సమావేశంలో సభ్యుల దృష్టికి తెచ్చారు. ఇందులో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకుని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే ప్రైవేట్ మార్కెట్లో వ్యాపారులు కొంతమేర ఎక్కువ ధర చెల్లించడంతో అనేకమంది రైతులు వారికి పంటను విక్రయించారని అన్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించగలిగామని తెలిపారు. ధాన్యం విక్రయించిన 50,732 మంది రైతుల ఖాతాల్లో 80 శాతం మేర 714 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందని, మరో వారం రోజుల్లో మిగతా 20 శాతం బిల్లుల చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. అదేవిధంగా రైసు మిల్లులకు కేటాయించిన లెవీ లక్ష్యంలో 92 శాతం సీఎంఆర్ సేకరణ పూర్తయ్యిందని, ఈ నెలాఖరు వరకు పూర్తి స్థాయిలో సేకరిస్తామని సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ జగదీశ్ సభ్యుల దృష్టికి తెచ్చారు. కొత్త రేషన్ కార్డుల గురించి సభ్యులు ప్రస్తావించగా, ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందిన వెంటనే దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని డీ.ఎస్.ఓ చంద్రప్రకాష్ వివరణ ఇచ్చారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 259 రేషన్ షాపుల ద్వారా సుమారు 4,51,200 పైచిలుకు కార్డుదారులకు రేషన్ బియ్యం పంపిణీ జరుగుతోందని వివరించారు. ఆసరా పెన్షన్ల వయోపరిమితి 57 సంవత్సరాలకు తగ్గించిన మేరకు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేసేలా ప్రభుత్వానికి నివేదించాలని సమావేశంలో సభ్యులు కోరారు. పశుసంవర్ధక శాఖ ద్వారా చేపడుతున్న గోపాలమిత్ర నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన చోట తక్షణమే నైట్ వాచ్ మెన్లు, అటెండర్లను నియమించి బడులలో సామాగ్రికి భద్రత కల్పించాలని డీ.ఈ.ఓకు సూచించారు. వైద్యారోగ్య శాఖపై చర్చ సందర్భంగా, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ, మెరుగైన వైద్య సేవలు అందేలా పర్యవేక్షణ జరపాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శన్ కు జెడ్పి చైర్మన్ విఠల్రావు ఆదేశించారు. ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలచే ఇంటింటి సర్వే జరిపించి సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి అవసరమైన మందులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ గోవింద్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఆయా మండలాల జెడ్పిటిసిలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

## టీఎస్ ఎస్ డబ్ల్యూజేప ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 67వ వర్ధంతిని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసో సియేషన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగన్న మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదే విధంగా దళిత,గిరిజన జర్నలిస్టులు, ప్రజల సమస్యలను పరిష్కారానికి తమ అసోసియేషన్ ప్రణాళిక బద్ధంగా పని చేస్తుందని తెలిపారు.త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అసోసియేషన్ ను బలోపేతం చేస్తామన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గైని భూమేష్, జిల్లా అధ్యక్షులు మారుశెట్టి హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శి నల్లజేరు విఠల్,ఉపాధ్యక్షులు కోటగిరి సతీష్, నాయకులు అయ్యాల ఆనంద్,ఎడ్ల మహేష్,డప్పు రమేష్,గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా 16 రోజుల అవగాహన సదస్సులు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అడ్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఐ యస్ ఆర్ డి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అమృత రాజేందర్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం నవంబర్ 25 వ తేదీన అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం డిసెంబర్ 10 వ తేదీ మానవ హక్కుల దినోత్సవం వరకు బాలికల పట్ల మహిళల పట్ల అనేకరకాలుగా జరుగుతున్న హింసల గురించి, లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. సమాజంలో ప్రతీ రోజు హింసలు జరుగుతున్నాయని, పని చేస్తున్న ప్రదేశాల్లో బయట వ్యక్తుల నుండి, విద్యాలయాల్లో, ముఖ్యంగా గృహ హింస, శారీరక హింస, మానసిక హింస, లైంగిక హింసలు జరుగుతున్నాయి. మనం అందరం కలిసి ముక్త కంఠంతో మహిళల పట్ల జరుగుతున్న హింసను వ్యతిరేకించాలన్నారు. అక్రమ రవాణ ప్రపంచంలో అతి పెద్ద మార్కెట్ గా తయారైంది. మనం అందరం కలిసి అక్రమ రవాణాను నిరోధించడానికి కలిసి పని చేయాల్సిన సమయం అవసరం ఉందని బాలికలు, మహిళల పట్ల సమాజంలో, పాఠశాలలో, కళాశాలలో వేదింపులకు గురైతే షీ టీమ్ కు, పోలీస్ సిబ్బంది100 కి, మహిళ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదనోపాద్యాయులు,సంస్థ ప్రతినిధులు రవళి, ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి ఇచ్చాం

**యువ సారధ్యానికి అవకాశం ఇస్తాం**

**నాయకత్వంలోను యువతకు 66 శాతం అవకాశాలు కల్పిస్తాం**

**కారుణ్య నియామకాలను పునరుద్ధరించిన ఘతన కేసీఆర్ దే**

**కేసీఆర్ తో సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు**

**ఎమ్మెల్సీ కవితతో టీబీజీకేఎస్ నేతల భేటి**

**ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

సింగరేణి సంస్థలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించామని, అదే స్ఫూర్తితో నాయకత్వ సారధ్యంలోనూ యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సింగరేణి ఎన్నికల నేపథ్యంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ. వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కింగర్ల మల్లయ్య బుధవారం హైదరాబాద్ లో కవితను కలిసి అనుసరించాల్సిన వ్యూహాలు, సన్నద్ధత గురించి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులు, ఉద్యోగుల్లో 50 శాతం ఉన్నారు కాబట్టి తమ యూనియన్ లో యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తామని, 66 శాతం వరకు నాయకత్వ బాధ్యతల్లో అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.1998లో ఆగిపోయిన కారుణ్య నియామకాలను 2018లో కేసీఆర్ తిరిగి పునరుద్ధరించి వేలాది మందిని నియమించారని పేర్కొన్నారు. జాతీయ సంఘాల కారణంగా 1998 వరకు కారుణ్య నియామకాలకు గండి పడిందని అన్నారు. కోల్ ఇండియా సంస్థలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని స్పష్టం చేశారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని నొక్కిచెప్పారు. సంస్థను లాభాలబాట పట్టించడానికి, సంస్థ ఎదుగుదలకు, కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ఎనలేని కృషి చేశారని, సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ దాదాపు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పించారని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాలను పంచారని గుర్తు చేశారు. 1999-2000లో లాభాల్లో కార్మికులకు కేవలం 10 శాతం వాటా ఉండేదని, తెలంగాణ ఏర్పడినప్పుడు 18 శాతంగా ఉండేదని, దాన్ని కేసీఆర్ 32 శాతానికి పెంచారని వివరించారు. తద్వారా కార్మికుల కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనం లభించిందని తెలియజేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61కి పెంచామమని, గతంలో సమ్మె చేస్తే సంస్థ జీతం ఇచ్చేది కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో 35 రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో పాల్గొన్న వారికి రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పూర్తి జీతం ఇచ్చారని ప్రస్తావించారు. కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించడం, క్వార్టర్స్ లో నివసించే వారు బేసిక్ లో 1 శాతం సంస్థకు చెల్లించాలన్న నిబంధనను కేసీఆర్ రద్దు చేశారని, డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి రూ. 25 లక్షలు చెల్లించాలన్న నిర్ణయం, కార్మికులు మెడికల్ అన్ ఫిట్ అయితే వేతన రక్షణ కల్పించడం, సొంత ఇల్లు నిర్మించుకునే వారికి రూ. 10 లక్షల వరకు సంస్థనే వడ్డీ భరించడం, ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థల్లో చదువుకునే కార్మికుల పిల్లలకు ఫీజు రియంబర్స్ మెంట్ వంటి విప్లవాత్మకమైన కార్మిక సంక్షేమ నిర్ణయాలను కేసీఆర్ తీసుకున్నారని కవిత వివరించారు

## ప్రమాణ స్వీకారానికి తరలి రావాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చేయనున్న ప్రమాణస్వీకారానకి మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి కోరారు. గురువారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఆహ్వానం ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి ఉన్నారు.

TIMES OF VARTHA (07-12-23)f_times of varha main (13-2).qxd 12/7/2023 5:45 AM Page 3


టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 07-12-2023


# కార్మికుల ఆకాంక్షలను కొత్త ప్రభుత్వం నెరవేర్చాలి



## ఐఎఫ్టియు రాష్ట్ర నాయకుల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల ఆంక్షలు నెరవేర్చాలని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టి.యు జిల్లా కార్యవర్గ సమావేశం శ్రామిక భవన్, కోటగల్లిలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో కొత్తగా ఏర్పడబోతున్న రాష్ట్ర ప్రభుత్వ హామీలు, కార్మికుల కర్తవ్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వనమాల కృష్ణ, కే. సూర్యం మాట్లాడుతూ.. తెలంగాణా ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కడం, అంతులేని అహంకారం, అప్రజాస్వామిక, నిరంకుశ విధానాలు అనుసరించడం, ముఖ్యంగా కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అనుసరించడం వల్లనే ఓటర్లు టీఆర్ఎస్ కు, కేసీఆర్ కు పరాజయం, పరాభవం ఇచ్చారన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం, కనీస వేతనాలు కూడా అమలు చేయకపోవడం కేసీఆర్ సర్కార్ వైఫల్యం అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని కేసీఆర్ సర్కారుకు తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా కార్మికులు తగిన గుణపాఠం చెప్పారన్నారు.తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను, ముఖ్యంగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ వర్కర్లు, మున్సిపల్ వర్కర్లు, గ్రామపంచాయతీ, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు తమ వేతనాల పెంపు, ఇతర సమస్యలను పరిష్కరిస్తుందని కొత్త ప్రభుత్వం పై విశ్వాసం ఏర్పరుచుకున్నారన్నారు. వీరి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. నరేందర్, జిల్లా అధ్యక్షుడు ఎం. ముత్తన్న, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు డి. రాజేశ్వర్, ఎం. వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శులు బీ. మల్లేష్, ఆర్. రమేష్, జిల్లా కోశాధికారి రవి, జిల్లా నాయకులు కిషన్, సత్యక్క, మురళి, సాయరెడ్డి, విఠల్, కిరణ్, లక్ష్మి, బిపాషా, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన అంబేద్కర్




## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అనగారిన వర్గాల కోసం ఎంతో పోరాటం చేశారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని పులంగ్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి, జిల్లా బీ జే పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అణగారిన ప్రజల కోసం ఎంతో పోరాటం చేశారని గుర్తు చేశారు.అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాల అభ్యున్నతి కృషి చేసి భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ అని, ఆ మహనీయుడి స్ఫూర్తితోనే బీజేపీ తెలంగాణ పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు పడిగేలా వెంకటేష్, నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దసరాపు కుమార్, ఎడ్ల బాల కిషన్, కార్పొరేటర్లు కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, ఎర్రం సుదీర్, పంచారెడ్డి శ్రీధర్, ఇల్లేందుల ప్రభాకర్, ఇప్పకాయల కిషోర్, ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్,భరత్ భూషణ్ బద్దం కిషన్, మండల అధ్యక్షులు పుట్ట వీరేందర్, గడ్డం రాజు, పవన్ ముందడ, బట్టీకారి ఆనంద్, రాజేందర్, కొత్త వేణు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సిద్ధ రామేశ్వర ఆలయంలో ఆర్డీఓ దంపతుల పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని సిద్ధ రామేశ్వర ఆలయంలో నిజామాబాద్ ఆర్డీఓ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్డీఓ రాజేంద్ర కుమార్ కుటుంబ సమేతంగా ఆలయానికి తరలివచ్చారు. ఆలయంలో గల స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ సిబ్బంది వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. వారి వెంట రామేశ్వర పల్లి గ్రామ ఎంపీటీసీ సభ్యులు చంద్రకాంత్ రెడ్డి ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలి

## ఏనుగు రవీందర్ రెడ్డి...



టైమ్స్ ఆఫ్ వార్త ు బాన్సువాడ:

బాన్స్ వాడ నియోజకవర్గం లోని వర్ని మండలం కేంద్రములో బుధవారం నియోజకవర్గ ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ మెజారిటీ శాసనసభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతున్నా తరుణం లో, కాబోయే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీప్రకటించిన ఆరు గ్యారంటీ లు, సంక్షేమ కార్యక్రమాలు నేరుగా లబ్ది దారులకు చేకూరుస్తామని రాబోయే రోజుల్లో ఎంపీ స్థానాలు గెలిపించు కొని, స్థానిక ఎన్నికల్లో కూడా మెజారిటీ స్థానాలు దక్కించు కుంటామని, తద్వారా కాంగ్రెస్ పార్టీకి బలమైన నియోజకవర్గం తీర్చిదిద్దుతామని, నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అందచేస్తామని తెలిపారు. అంతకుముందు బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో సుడిగాలి పర్యటన చేసి, కార్యకర్తల సమావేశం నిర్వహించి, నాయకుల్లో కార్యకర్తల్లో ధైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు, తదితరులు, పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాల కేంద్రాలను సందర్శించిన డాక్టర్ ఏ అంబరీష్

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బయ్యారం మరియు గంధంపల్లి, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించి మాట్లాడుతూ, ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి టీకాలు 100% వేయించాలని, గర్భిణీ స్త్రీలందరినీ 12 వారాలలోపు నమోదు చేయాలని, రక్తహీనత గుర్తించి వారికి ఐరన్ ఫోలిక్ టాబ్లెట్స్ ఇచ్చే విధంగా, అవగాహన కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,30 సంవత్సరాల పైబడిన వారందరినీ, అసంక్రమిత వ్యాధులైన, బిపి షుగర్ క్యాన్సర్ వ్యాధులను గుర్తించి, చికిత్స అందించే లాగా, అవగాహన కల్పించాలని, కుష్టి వ్యాధికి సంబంధించి, రాగి వర్ణము గల మచ్చలు గాని లేదా స్పర్శ లేని మచ్చలు గాని ఉన్నచో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సంప్రదించాలని, ముందుగా గుర్తించి చికిత్స తీసుకొన్నచో అంగవైకల్యం రాకుండా కాపాడగలుగుతామని, ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు ప్రజలలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సాగర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ , కృష్ణార్జునరావ్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్ సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, వైద్యానికి సిబ్బంది పాల్గొన్నారు.

# బాన్సువాడ దళిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త ు బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం బాన్సువాడ దళిత సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి నీళ్లతో, పాలతో, అభిషేకించి మెడలో దండ వేసి మనసారా వేడుకున్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ మౌనం పాటించి,ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన దళిత జాతి అభ్యున్నతికి చేసిన సేవల గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ పి. శ్రీనివాస్ ప్రసాదతో పాటు బాన్సువాడ దళిత సంఘం నాయకులు మల్లూరి సాయిలు డోన్ కంటి వినోద్ బంగారు మైసయ్య బంగారు హరి ప్రసాద్ తో పాటు దళితులు,దళిత ఉద్యోగ సంఘం ప్రతినిధులు యు డి సి లక్ష్మణ్, తదితరులు, పాల్గొన్నారు.

# బారాస పార్టీకి వెన్నుపోటు పొడిచిన నాయకుల కు బహిష్కరణ వేటు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్స్యువాడ పట్టణ కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బానోత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా బానోత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ తరుపున పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.అదే విధంగా పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడి పార్టీకి వెన్నుపోటు పొడిచిన దేశాయ్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ బునేకర్ జ్యోతి ప్రకాష్,బోర్లం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యరాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి,ఆమె భర్త దేవేందర్ రెడ్డి, లను అధిష్టానం ఆదేశాల మేరకు బీ ఆర్ ఎస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఇక ముందు పార్టీ కార్యక్రమాలకు వీరికి ఎలాంటి సంభందం ఉండదని ప్రకటన విడుదల చేశారు.ఆయన వెంట కామారెడ్డి జిల్లా రైతుబంధు అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి,బాన్సువాడ ఏఎంసి చైర్మన్ నెర్రె నర్సింలు, బరాస మండల సీనియర్ నాయకులు దొడ్ల వెంకట్రామిరెడ్డి, పోతుల బొగడ గోపాల్ రెడ్డి, మహమ్మద్ ఎజాజ్,బారాస పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్గౌడ్,తదితరులు,ఉన్నారు.

# నిరాధారణకు గురైన వారికి ప్రభుత్వం సౌకర్యాలు కల్పించాలి

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతి

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమాజంలో నిరాదరణకు గురైన వారికి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, సమాజంలో దివ్యాంగులకు ఎన్నో పథకాలు ప్రభుత్వం ద్వారా అందిస్తుందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి అన్నారు. జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్నేహ సొసైటీ సైతం సమాజంలో అణగారిన వర్గాలకు ఎన్నో సేవలు అందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా దివ్యాంగుల పాఠశాలలు, సెక్స్ వర్కర్లకు, ట్రాన్స్ జెండర్లకు, స్వలింగ సంపర్కులకు, మహిళలకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నారు అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా దివ్యాంగులకు వినికిడి యంత్రాలు అందించామని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వచ్చిన సందర్భంలో దివ్యాంగులతో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. దీంతో దివ్యాంగులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు అవకాశం వచ్చిందన్నారు. స్నేహ సొసైటీలో చదువుతున్న విద్యార్థులు చాలా పరిశుభ్రంగా చురుకుగా ఉండాలని వారికి శిక్షణ ఇస్తున్న స్నేహ సొసైటీ సిబ్బందిని, యాజమాన్యాన్ని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా దివ్యాంగులకు ఎటువంటి అవసరాలు ఉన్నప్పటికీ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా వాటిని పరిష్కరిస్తామన్నారు. ఇందులో భాగంగా గౌరవ అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి పాల్గొని దివ్యాంగుల దినోత్సవం గురించి మాట్లాడి ప్రసంగించారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగుల మధ్య సేవలు అందిస్తున్న వివిధ దివ్యాంగులను ఘనంగా సన్మానించారు. వీరితోపాటు డిఆర్డిఏ జిల్లా కోఆర్డినేటర్ నర్సింలు, స్నేహ సొసైటీ శారీరక వైకల్య విభాగం టీచర్ నోముల లక్ష్మి, వినికిడి లోపం విభాగం రవి, ఉదయ్, అంధత్వ విభాగం నుంచి శివకుమార్, రమేష్, మానసిక వైకల్యం విభాగం నుంచి గంగ ప్రసాద్, రాజు, ప్రత్యేక విద్యా నిపుణులుగా పనిచేస్తున్న పి. రాజేశ్వరి, విమల ను అతిథుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ ప్రత్యేక వేడుకల్లో దివ్యాంగ విద్యార్థులు యోగాసనాల ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అబ్రపర్చారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ నైపుణ్యతలను ప్రదర్శిస్తున్న అశ్వక్ అహ్మద్ ను ప్రశంసించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సూరి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ వికాస్, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తాజాగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించినందుకు సోనియా గాంధీకి, మల్లికార్జున్ ఖర్గే కు, రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమింపబడిన రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. రాబోయే కాలంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యంగా, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని యాదగిరి తెలిపారు. తొమ్మిది సంవత్సరాల క్రితం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల అభీష్టం మేరకు తెలంగాణ యువతకు ఉద్యోగాలు వస్తాయని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రన్ని ఇస్తే కెసిఆర్ అవినీతి చేస్తూ కుటుంబ పాలన చేశారని, దానిని గుర్తించిన ప్రజలే వారికి బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన ప్రజలకు సేవ చేస్తూ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లా నుంచి ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన సుదర్శన్ రెడ్డికి, డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి, మదన్ మోహన్, లక్ష్మి కాంత్ రావును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తారాచంద్ నాయక్, రవి నాయక్, శ్రీను నాయక్, వేంకట్రం నాయక్, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

# డా.బి ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

డా.బి ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజంపేట మండలం అరగొండ గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డా. బి ఆర్ అంబెడ్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి మాదిగ మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయ కోవిధులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి ఆర్ అంబెడ్కర్ తన చేతి రాతతో మన తల రాత ను, దేశ భవిత రాతను మార్చిన జ్ఞాన యోధుడు, మన మహాత్ముడు మన అంబెడ్కరుడి 67 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 07-12-2023



# నిజామాబాద్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటా

**తొమ్మిదిన్నర సంవత్సరాలు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అభివృద్ధికి అంకితం చేశాను**

**ప్రజలు రెట్టింపు అభివృద్ధిని కోరుకుంటున్నారేమో కానీ కెసిఆర్ ను తిరస్కరించారని భావించడం లేదు**

**సహాయం అందించేందుకు ఎమ్మెల్యే పదవి అవసరం లేదు**

**ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును గౌరవిస్తున్న**

**విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గత తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు నిజామాబాద్ నగర ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని అభివృద్ధి కోసమే అనునిత్యం అంకితం చేశానని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో రెండు పర్యాయాలు తనకు అవకాశం ఇచ్చి ఏమీ లేదా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. దానికి అనుగుణంగానే నగర ప్రజలు ఊహించిన దానికి రెట్టింపుగా అభివృద్ధి చేశానని వివరించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఎక్కువ సమయం అభివృద్ధి పనులకు కేటాయించానన్నారు. ఇందులో భాగంగా నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయం, ఐటి హబ్, మినీ ట్యాంక్ బండ్, రైల్వే వంతెన, వైకుంఠ దామలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, డివైడర్ లు, అందమైన లైట్లు నిర్మాణం చేసానన్నారు. కుల సంఘాలను గౌరవిస్తూ కుల మతాలకు అతీతంగా కోట్ల రూపాయలతో భవనాలు నిర్మాణం కోసం సిడిపి నిధులు మంజూరు చేసానని, ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు కరోన విపత్కర సమయంలో, భారీ వర్షాలు కురిసినపుడు వారికి అండగా ఉంటూ ఉచితంగా భోజనం వితరణ చేసానన్నారు. అర్హులైన వారికి కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్, పింఛన్లు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తూ వారికి భరోసా ఇచ్చానన్నారు. అయినప్పటికీ ప్రజలు మరింత రెట్టింపు అభివృద్ధిని కోరుకుంటున్నారని, అదేవిధంగా మార్పును సైతం కోరుకుంటున్నా పరిస్థితులు సహజమేనని అన్నారు. అయితే టిఆర్ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీ మరింత ఎక్కువ పని చేస్తుందని ప్రజల్లో ఉన్న భావన సరైనదే అని, కానీ కెసిఆర్ ను తిరస్కరించింది అని తాను భావించడం లేదని స్పష్టం చేశారు. ఏది ఏమైనప్పటికీ ప్రజల తీర్పును కచ్చితంగా గౌరవించాల్సిన బాధ్యత ఒక ప్రజా ప్రతినిధిగా తనపై ఉందన్నారు. దానిని అంగీకరిస్తూ నూతనంగా ఏర్పడ్డ అధికార పార్టీ నాయకులు సైతం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. తెలంగాణ సాధనలో భాగంగా కేసీఆర్ పిలుపు మేరకు గల్లీలో, ఢిల్లీలో ఉద్యమంలో పని చేసానని ఆయన గుర్తు చేశారు. 2009లో మెంబర్ ఆఫ్ పార్లమెంట్ గా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ కూడా ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్నానని ఆయన తెలిపారు. సేవ చేయాలనే సంకల్పం ముందు ఎటువంటి పదవి అవసరం లేదని బీగాల స్పష్టం చేశారు. నిజామాబాద్ ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చినా సోదరునిలా, ఒక నాయకునిలా అండగా ఉంటానన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్లు వేసిన వారికి, ఓట్లు వేయని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దండు నీతు కిరణ్, రెడ్కో మాజీ చైర్మన్ అలీం, నుడ మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు మీర్ మాజాజ్ అలీ, నవీద్ ఇక్బల్, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు, యెనుగందుల మురళి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త ు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం మైలారం గ్రామంలో బుధవారం గ్రామ స్థాయి కాంగ్రెస్ కార్యకర్త పెరిక నాగభూషణం కుమారుని పెళ్లికి బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఎల్లారెడ్డి మాజీఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి ఆరట్టు ఊరేగింపు

**పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి హరిహర పుత్ర అయ్యప్ప స్వామి అరట్టు ఊరేగింపు ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో అర్బన్ శాసనసభ్యుడు దన్పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరై స్వామివారిని దర్శించుకొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామిని తరిస్తే సకల బాధలు తోలుగుతాయన్నారు. నేను అయ్యప్ప స్వామిని తరించడం తోనే ఈ రోజు ఉన్నత స్థాయిలో ఉన్నాను అన్నారు. స్వామి ఉరిగింపు కార్యక్రమం బొడ్డెమ్మ చెరువు వరకు కొనసాగింది. అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని దన్పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భక్తవస్తలం, ఆలయ పూజారి రమేష్ శర్మ, పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, సివిల్ స్వాములు పాల్గొన్నారు.

# వాగులు వద్ద బందోబస్తు ఏర్పాటు చేసిన అధికారులు

**భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు**

**- పొంగే వాగుల వద్ద ఎట్టి పరిస్థితిలో కూడా దాటే ప్రయత్నం చేయకండి**

టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

మిచౌంగ్ తుపాను ప్రభావంతో చంద్రుగొండ మండల వ్యాప్తంగా రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురవడంతో వాగులు వంకలు నిండి ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో అప్రమత్తమైన పోలీస్ అండ్ రెవిన్యూ శాఖ డిపార్ట్మెంట్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని పోకలగూడెం, గానుగపాడు, సీతాయిగూడెం, గ్రామాలకు వెళ్ళే రహదారులపై వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో తహశీల్దార్ మహ్మద్ సాదియా సుల్తానా, సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి తన సిబ్బందితో వాగుల వద్దకు వెళ్లి గ్రామపంచాయతీ ట్రాక్టర్లను, బోడ్లను, రోడ్డుకి ఇరువైపులుగా అడ్డంపెట్టి వాహనదారులను, గ్రామస్తులను, వాగులు వద్దకు రాకుండా బందోబస్తు నిర్వహించారు. వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లో కూడా వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. వర్షాలు తగ్గేంతవరకు అత్యవసరమైతే తప్పితే ఎట్టి పరిస్థితుల్లో కూడా బయటకు రావద్దని సూచించారు. తమ పిల్లలను తల్లిదండ్రులు ఇంటి వద్దనే జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో కూడా వారిని బయటికి పంపే ప్రయత్నం చేయొద్దు అన్నారు.



# బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ 67 వ వర్ధంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట మండల కేంద్రంలోని స్థానిక డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బుధవారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త, న్యాయకోవిధులు, రాజనీతిజ్ఞులు, భారతరత్న బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్, అంబేద్కర్ సంఘం సభ్యులు రవి, రాజనర్సు, శ్రీకాంత్, కాశి, మధు, నర్సింలు, బన్నీ, శ్రవణ్, శశి, ప్రసాద్, అంగన్వాడి టీచర్ జ్యోతి, అంగన్వాడీ చిన్నారులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో అన్నదాత కుదేలు

**- చేతికొచ్చిన పంటలు పూర్తిగా నీటి పాలు అయ్యాయి**

**- ప్రభుత్వమే తమను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలంటూ రైతులు ఆవేదన**

టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

మిచౌంగ్ తుపాను రైతుల పాలిట శాపంగా మారింది చేతికొచ్చిన పంటలు పూర్తిగా నీటిపాలు కావడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలిపిస్తున్నారు. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చంద్రుగొండ మండల వ్యాప్తంగా మిర్చి, వరి, పత్తి, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. చంద్రుగొండ మండల వ్యాప్తంగా వరి 5 వేల ఎకరాల్లో, పత్తి 8 వేల ఎకరాల్లో, మిర్చి 6 వేల ఎకరాల్లో, రైతులు సాగు చేసారు . ఈ అకాల వర్షాలతో తమ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రభుత్వమే తమను ఆదుకొని న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు. అలాగే మండల పరిధిలోని గానుగపాడు, అన్నారంతండం, గ్రామాల మధ్య వాగు, పోకలగూడెం, బాల్యతండా, గ్రామల మధ్య వాగు చంద్రుగొండ, సీతాయిగూడెం గ్రామాల మధ్య వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి వాగులు వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి గ్రామస్తులు ఎవరు వాగుల వద్దకు వెళ్ళకుండా చర్యలు చేపట్టారు. గ్రామాల్లో ఉన్న చెరువులన్నీటికి వరద తాకిడికి పెరగడంతో అలుగులు పోస్తున్నాయి. అలాగే చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వర్షపు నీరు పాఠశాల ఆవరణలో చేరడంతో పాఠశాల ప్రాంగణం మొత్తం చెరువును తలపిస్తోంది. జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయటానికి ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని నమోదు చేసుకుంటున్నారు.





# తలమడ్ల గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో భాస్కర్ గౌడ్ గురు స్వామి కూతురు పుట్టిన రోజు డిసెంబర్ 5 మంగళవారం సందర్భంగా అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూతురు పుట్టిన రోజున పడి పూజ చేయడం చాలా సంతోషంగా ఉంటుందని, కుటుం బానికి సుఖ సంతోషాలు ఉంటాయని అన్నారు. అయ్యప్పస్వామి పూజ అనం తరం భజన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వామీ రాజేంద్రప్రసాద్, కన్నె స్వాములు, కత్తి స్వాములు, గద స్వాములు, గంట స్వాములు రవి గౌడ్, యస్వంత్, రాజు, సాయి రెడ్డి, శ్రీకాంత్, అనిల్, మని స్వాములు, భజన మండలి సభ్యులు నడిపి సిద్ది రాములు, కమ్మరి శ్రీనివాస్, నాగ భూషణం, స్వామి, రమేష్, తదితరులు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఎడపల్లి మండలంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఈమేరకు మండలంలోని ఆయా గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.దళిత సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే సాటాపూర్ గేట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పలువు మండల దళిత సంఘం నాయకులు పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఎడపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్ పిఎస్ నాయకులు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ.... అభాగ్యుల పాలిట భవిష్యత్తు క్రాంతి, కుల, మత, వర్గ వైషమ్యాలు లేని సమాజ నిర్మాణం కొరకు అహర్నిశలు కృషి చేసిన ధీశాలి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ కృషి వల్లనే దళితులకు అన్ని రంగాల్లో గౌరవం దక్కిందని వారు పేర్కొన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే అద్దాల మేడలు,రంగుల గోడలు కాదని పౌరుని నైతిక అభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని చాటిచెప్పిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన వ్యక్తి అని ఆయన చూపిన మార్గంలో నేటి యువ తరం నడవాలని అలాగే ఆయన ఆశ యాలను మనం నిలబెట్టాలని సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ కన్వీనర్ ఈశ్వర్,రాష్ట్ర మాల మహానాడు పరిమి కోటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అర్చన సూర్య కాంత్, భారీ, ఇర్ఫాన్, గోవింద్, వాగ్మారె సుశీల్, వాగ్మారె సిద్ధార్, ఆయా గ్రామాల

# శ్రీ కాల భైరవ స్వామి జన్మ దినోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి





జిల్లాలోని రామారెడ్డి మండలం ఇసనపల్లి రామరెడ్డి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో అగ్ని గుండాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు స్వామి,అసిస్టెంట్ సురేందర్, ఆ లయ అర్చ కులు శ్రీనివాస్ శర్మ, వివిధ గ్రామాల భక్తులు,ప్రజలు,మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# మండల కేంద్రంలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయకోవిదులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరించుకుంటూ బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ నారాగౌడ్, మాజీ మండల అధ్యక్షులు వంజరి ఎల్లమయ్య, ఉప సర్పంచ్ రవి, జొన్నల రాజు, అశోక్, శంకర్ పంతులు, బైరయ్య, గులాం, రాజు, నగేష్, కిరణ్, సాయిరాం, సంగేమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ శివారులో మహీంద్రా వ్యాన్ బోల్తా



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జన్కంపేట్ గ్రామ శివారులో పండ్ల లోడ్ తో వెళుతున్న ఓమహీంద్రా వ్యాన్ బోల్తా కొట్టింది.మహారాష్ట్ర నుండి దానిమ్మ పండ్ల లోడ్ తో నిజామాబాద్ వైపు వస్తున్న టిఎస్16యుడి 1749 నెంబరు గల వ్యాన్ జాన్కంపేట్ శివారులో బాసర రోడ్డులోని నితిన్ దాభా వద్ద టైర్ ఎక్సెల్ విరిగి బోల్తా కొట్టి రోడ్డు ప్రక్కల పడింది.ఈఘటనలో ఎవరికి గాయాలు కాకపోగా లక్ష విలువగల పండ్లు ధ్వంసం అయ్యాయి.

# ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనం రూపుమాపడానికి కృషి చేశారని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, డి ఆర్ డి ఓ సాయన్న, జిల్లా ఎస్సీ సహాయ సంక్షేమ అధికారి వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, టీఎన్జీవోఎస్ జిల్లా కార్యదర్శి సాయిలు, అధికారులు సాయి రెడ్డి, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన గ్రామ పంచాయతీ సిబ్బంది



టైమ్స్ ఆఫ్ వార్త రాంజంపేట

రాజంపేట మండల కేంద్రంలోని న్యూ బీసీ కాలనీలో నల్ల శారద అనే వృద్ధురాలు మంగళవారం రాత్రి మృతి చెందింది. ఆమెకు నా అనే వారు ఎవరూ లేకపోవడంతో కాలనీ వాసులు గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, సిబ్బంది న్యూ బీసీ కాలనీ చేరుకొని కాలనీ పెద్దలతో పంచనామ నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూ బీసీ కాలనీ మహిళలు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి, కాలనీ వాసులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, మండల బిజెపి నాయకులు సింహం, పందుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# టేక్రియాల గ్రామంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి వేడుకలను కామరెడ్డి మండలం టెక్రియల్ గ్రామం మున్సిపల్ 13 వ వార్డులో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. దళిత బహుజన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయులు, భారత రాజ్యాంగ రూపకర్త, అంబేద్కర్ అని , ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు కొత్తపల్లి సుధాకర్, కౌన్సిలర్ శంకర్రావు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడుదుల రాజు, జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు ఎడ్ల రాజు, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బొట్టు శీను, బాబు, శేఖర్, సంజీవులు, చింటూ, సాయి శివకుమార్, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప అరట్టు ఉత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త -బోధన్

బోధన్ పట్టణంలో అయ్యప్ప అరట్టు ఉత్సవ వేడుకలు భక్తి శ్రద్దలతో,వైభవోపేతంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని రాకాసిపేట్ లో గల అయ్యప్ప ఆలయం నుండి అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో అయ్యప్ప స్వాములు,భక్తులు ఊరేగించారు.భక్తి శ్రద్దలతో చేపట్టిన అరట్టు ఉన్నవ కార్యక్రమాన్ని బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ ప్రారంభించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అయ్యప్ప అరట్టు ఉత్సవంలో అయ్యప్ప స్వాములు భక్తి పారవశ్యంతో పాటలు పాడుతూ,నృత్యాలు చేశారు. పట్టణ శివారులోని పసుపు వాగును పంపా నదిగా భావిస్తూ ఆలయ అర్చకులు సంతోష్ శర్మ వేద మంత్రోమచ్చరణాల నడుమ అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి చక్రస్నానం జరిపించారు. అనంతరం అయ్యప్ప ఆలయంలో పడిపూజ నిర్వహించి అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి, అయ్యప్ప సేవా ట్రస్ట్ అధ్యక్షులు శివన్నారామణ, కార్యదర్శి చక్రవర్తి,కోశాధికారి శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు, గురుస్వాములు గోవింద్ రెడ్డి, సత్యం, శంకు, రంగారావు, ఓంకార్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జిల్లా జట్లు ఖరారు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లా జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా జిల్లా పాఠశాలల క్రీడల నిర్వహణ కార్యదర్శి కే సంగీతరావు సూచనల మేరకు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ గ్రౌండ్ నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 బాల బాలికల ఎంపికలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. వీరిని జట్లుగా విభజించి బాల బాలికలకు వేరువేరుగా పోటీలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్టు ఈనెల 7 నుంచి జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ పాఠశాలల అండర్ 14 హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఏం పిల్లలకు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ సీనియర్ మహమ్మద్ అజ్మత్ ఖాన్, ఎం. శ్రీనివాస్ నిర్ణతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు హాకీ శ్రీనివాస్, కిషోర్, వెంకట్, నాగరాజు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.ఎంపికైన వారు వివరాలు బాలుర జట్టులో విగ్నేష్ ధీప్, సాయి రోషన్, సాయి కృష్ణ, మహమ్మద్ రియాన్, అశ్విత్, దీప్చంద్, సందీప్, అర్మాన్, రోహిత్ దయాల్, సంవర్ధన్, చరణ్, సాయి చరణ్, ప్రణీత్ కుమార్, చరణ్ రాజ్, సృజన్, జోషి. బాలికల జట్టులో సహారా, శృతి, వైష్ణవి, శ్రీవేద, సాగరిక, విజిత, అంజలి, గగన, రిత్విక, మహిత, లాస్య, అక్షర, భావన, వర్షిని, నందిని, కార్తిక, రబిట్ రియాని, ఫిర్దౌస్ ఉన్నారు.

# ఎడ్యుఫేర్ తో విద్యార్థులలో సృజనాత్మకతను, వైజ్ఞానికత దృష్టిని పెంపొందిస్తాయి





నిర్మల హృదయ పాఠశాల కరస్పాండెంట్ యూ. నిర్మల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యార్థుల్లో సృజనాత్మకతను వైజ్ఞానికత దృష్టిని పెంపొందించేందుకు ఎడ్యుఫయర్ ఎంతో పెంపొందిస్తాయని నిర్మల హృదయ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ యు. నిర్మల అన్నారు. నిర్మల హృదయ పాఠశాలలో ఘనంగా ఎడ్యుఫేర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎడ్యుఫేర్ విద్యార్థులలో సృజనాత్మకను, భాషా పరమైన అంశాలలో పట్టును వైజ్ఞానికత దృష్టిని పెంపొందిస్తాయన్నారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నర్రా రామారావు హాజరయ్యారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో ఎడ్యుఫైర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎడ్యుఫేర్ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసిన ప్రదర్శనలు వారు ఆసక్తిగా తిలకించారు. సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ముఖ్యంగా ఎడ్యుఫేర్ ప్రదర్శనలో సింగరేణి కార్మికుల కష్టాలను కళ్ళకు కట్టినట్టు, గణితములు సులువైన పద్ధతులు, సాంఘిక శాస్త్రంలో సులువుగా రాష్ట్రాలు రాజధానులు గుర్తించడం, వనరుల వినియోగంపై చక్కటి ప్రదర్శనను ప్రదర్శించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల పిల్లల్లో సృజనాత్మకతను భాషాపరమైన అంశాలలో పట్టును వైజ్ఞానికత దృష్టిని పెంపొందిస్తాయని అన్నారు. ఈ ఎడ్యుఫేర్ కార్యక్రమంలో ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు పిల్లలు ప్రదర్శించిన అంశాలను వారు తిలకించారు. నేటి బాలలే రేపటి పౌరులు అందుకే ఇలాంటి అంశాలపై పట్టు సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు వారు సూచించారు. ఈ ఎడ్యు ఫెయిర్ కార్యక్రమంలో సుమారు 1000 ప్రదర్శనలు ప్రదర్శించి ప్రతిభ నైపుణ్యతలను చాటారని కరస్పాండెంట్ నిర్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సరిత సింగారెడ్డి, సిస్టర్ సురేఖ, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని టిఎన్జీవో ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాబాసాహెబ్ సేవలను స్మరించుకుని టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యవర్గ బృందం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు సంఘం అమృత్ కుమార్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, టిఎన్జీవో కేంద్ర సంఘ కార్యదర్శి పోల శ్రీనివాస్, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు వసుమతి దేవి, కొంకి జాన్ సుభాకర్ జాఫర్ హుస్సేన్, జాకీర్, హుస్సేన్, సంజీవయ్య, విశాల్, ఉమా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

## టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



తుఫాన్ ప్రభావంతో రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తక్షణం స్పందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి...శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్ వాడి కేంద్రం, వైద్య శాల, పాఠశాలలు ఉంటే ఖాళీ చేయించాలని రెవిన్యూ అధికారులను అదేశించాం.విద్యుత్ అధికారులు ప్రమాదాలు జరగకుండా సిబ్బందిని స్థానికంగా సిద్ధంగా ఉంచాలి.అతిబేగంగా గాలులు వీస్తున్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా, పశువులు ప్రమాదాలు గురికాకుండా విడిచి పెట్టకుండ ఉండేందుకు అధికారులను అదేశించాం. రైతులు, రైతాంగ కూలీలు పొలాల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నాం.ఇప్పటికే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాం.చెరువుల వద్ద భద్రతకు ఇసుకతో నింపిన బస్తాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్థాయి అధికారులకు అదేశాలిచ్చాం.కేసముద్రం మండలంలోని అర్పణపల్లి ని దృష్టిలో ఉంచుకుని అధికారులను అప్రమత్తంగా ఉండాలని అదేశించాం.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ లు అదనంగా ఏర్పాటు చేసుకొని ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని సూచించాం పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటాం...కలెక్టర్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసాం... 24 గంటలు నిర్వహణ కొనసాగిస్తున్నాం.

# బాన్సువాడలో డిసెంబర్ 9న గురు పాదపూజ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సరస్వతి ఫంక్షనల్ ఆవరణలో డిసెంబర్ 9న గురు పాదపూజ మహోత్సవం చేపడుతున్నట్లు అయ్యప్ప మాల ధారణ వ్యవస్థాపక గురుస్వామి దంపతులు బెజుగం ఉమా- శంకర్ లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నాచారం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామీజీ తోపాటు కామారెడ్డి అయ్యప్ప గురు స్వామి దంపతులు కేదార్నాథ్ శర్మ, మంగళగిరి చేర్యాల గురుస్వామి దంపతులు నరసింహమూర్తి, హైదరాబాద్, సనత్ నగర్ అయ్యప్ప గురు స్వామి అరుణ్, భిక్కనూర్ అయ్యప్ప గురు స్వామి చంద్రశేఖర్, నిజామాబాద్ అయ్యప్ప గురు స్వామి గుండయ్య, బోధన్ అయ్యప్ప గురు స్వాములు జగ్జీవన్, విజయ్ కుమార్ గౌడ్, రుద్రూర్ అయ్యప్ప గురుస్వామి ఓంకార్ లకు పాదపూజ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములు, అమ్మ స్వాములు, అయ్య స్వాములు, భక్తులు, హిందూ బంధువులందరూ సకాలంలో హాజరై పాదపూజ మహోత్సవంలో పాల్గొని గురు స్వాముల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

TIMES OF VARTHA (07-12-23)f_times of varha main (13-2).qxd 12/7/2023 5:45 AM Page 6



## ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణను సన్మానించిన ఇన్నర్ వీల్ క్లబ్ బృందం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతనంగా ఎన్నుకోబడిన నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తాను ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అద్భుత మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ నగర అభివృద్ధిలో తమదైన శైలిలో సేవలందించాలని వారు కోరారు. ఇప్పటికే ప్రజా సేవలో నిరంతరం నిస్వార్థ సేవలు అందిస్తున్న ఆయన సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా పూలమాలనేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత పాండు, సులోచన రాణి, ఐ ఎస్ ఓ వైశాలి సుబేదార్, ఎండల రజిని, డాక్టర్ భాగ్యలక్ష్మి, సాక్షి బన్సల్, డాక్టర్ పోల మీరా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు మిట్టపల్లి విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు మిట్టపల్లి హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం. గంగ మోహన్ తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరు ఈ నెల 8 నుంచి 9 వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరగనున్న 67వ స్కూల్ గేమ్స్ బేస్ బాల్ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇందులో అండర్ - 14 బాలుర విభాగంలో మెండే రాహుల్, బాలికల విభాగంలో గుండా స్నేహ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుశీల్ కుమార్ రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తూ.. రాష్ట్ర పోటీలో చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలిపి జాతీయ పోటీలకు ఎంపిక కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాఘవేందర్ రావు, పోశెట్టి, బాల్ రాజ్, నిరంజన్, శ్రీధర్ చారి, సురేష్ బాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు మర్కంటి గంగా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్లో భోజనాలు పరిశీలించిన పీ.డీ.ఎస్.యూ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో ఉన్న పలు సంక్షేమ హాస్టల్లో పి.డి.ఎస్.యూ నాయకులు రాత్రి భోజనాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ నాయకులు జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, హాస్టల్ వార్డెన్సు నిత్యం అందుబాటులో ఉండాలని, పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా చూడాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ మెస్ చార్జీలు ప్రభుత్వం పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మనోజ్, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జైతపూర్ లో విద్యుత్ షాక్ తో పాడిగేదెలు మృతి




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదేలు మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకొంది. వివరాలిలా ఉన్నాయి.. జైతాపూర్ గ్రామానికి చెందిన భాష బోయిన పరశురాములు అనే రైతుకు చెందిన పాడి గేదేలు గ్రామ శివారులో మేతకు వెళ్లిన చోట విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి గ్రామశివారులోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు విరిగి పడి విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు సైతం నేలకూలాయి. వీటిని ఇంతవరకు సరిచేయలేదు. విద్యుత్ వ్యవస్థను పునరుద్ధ రించలేదు. వ్యవసాయ భూముల్లో ఎక్కడికి అక్కడ విద్యుత్ వైర్లు తెగిపడి ఉన్నాయి. వీటికి విద్యుత్ ప్రవాహం లేదనే ఉద్దేశంతో పాడి రైతులు తమ గేదెలను వ్యవసాయ భూములలో మేతకు తీసుకువెళ్లారు. మేత మేస్తున్న క్రమంలో బుధవారం విద్యుత్ పునరుద్ధరణ పనులలో భాగంగా విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ ను పునరుద్ధరణలో భాగంగా ట్రాన్స్ ఫార్మర్ లను ఆఫ్ చేశారు. మిగిలిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు విద్యుత్తును పునరుద్ధరించే పనిలో ఉన్నారు. ఈక్రమంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఆఫ్ చేసి మరమ్మత్తులు నిర్వహిస్తూ ఉండగా గుర్తు తెలియని వ్యక్తి ఓ ట్రాన్స్ఫార్మర్ను ఆన్ చేశారు. దీంతో వేలాడుతున్న విద్యుత్ తీగలకు విద్యుత్ ప్రవాహం జరిగింది ఇదే సమయంలో పంట భూముల్లో మేతమేస్తున్న రెండు పాడి గేదేలకు ఈ విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఆఫ్ చేసి పెట్టగా, సమాచారం ఇవ్వకుండా గ్రామానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఆన్ చేయడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో రెండు పాడి గేదలు మృతి చెందడంతో రైతు పరుషురాములుకు రెండు లక్షల రూపాయల నష్టం వాటిల్లింది. అక్కడే ఉన్న పాడి రైతుకు తృటిలో ప్రమాదం తప్పింది.

# అంబేద్కర్ ఆశయాలే మనకు ఆదర్శం...

### ఘనంగా జెఎన్టియూలో అంబేద్కర్ 67 వ వర్ధంతివేడుకలు...
### ఘన నివాళులు అర్పించిన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




జె ఎన్ టి యూహెచ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ మంజూరు హుసేన్ యూనివర్సిటీ ఉన్నత అధికారులు యూనివర్సిటీ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ కుమార్ రెడ్డి , అన్ని డిపార్ట్మెంట్స్ హెచ్ ఓ డి లు, ఆయా డిపార్ట్మెంట్ ల ప్రొఫెసర్స్, కాంట్రాక్ట్ అధ్యాపకులు, యూనివర్సిటీ కాలేజీ లో పలు డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న ఉద్యోగులు కాలేజీ విద్యార్థులు పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులర్పిచారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా దేశానికి గొప్ప మేలు చేసార న్నారు. ఆయన దేశ విదేశాల్లో పలు యూనివర్సిటీ లో చదువు కొని ఆయా దేశాల్లో గొప్ప గా జీవితం గడిపే అవకాశం ఉన్నా కూడ దేశం మీద ప్రేమ తో ఇక్కడ జరుతున్న స్వతంత్ర ఉద్యమం లో పాల్గొన్నారు. రాజ్యాంగం అందించి,అన్ని వర్గాల వారికి మేలు జరిగే విధంగా డాక్టర్ అంబెద్కర్ కృషి చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ కుమార్ రెడ్డి మాటాడుతూ దేశం గర్వించదగ్గ దగ్గ గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్. ఆనాటి పరిస్థితి ల్లో చదువు కోవడం కోసం చాల కఠినమైన పరిస్థితులు ఎదుర్కొన్నారు. అంబేద్కర్, గొప్ప గొప్ప చదువులు చదివి ఎంతో క్లిష్ట మైన భారత దేశ రాజ్యాంగం రచన లో ప్రధాన పాత్ర పోషించి దేశానికి దేశ ప్రజలకు గొప్ప స్ఫూర్తిదాయక గ్రంధం అందించి అందరికి మేలు చేశారు. వారు ఇచ్చిన హక్కు లు బాధ్యత లు మనం తప్పకుండా పాటిస్తూ దేశ ప్రగతి కి, ప్రజల ఉన్నతికి, అందరం కట్టుబడి ఉండాలి. అప్పడే డాక్టర్ అంబెద్కర్ కి మనం అందించే నిజమైన నివాళి అన్నారు. డాక్టర్ మంజూరు హుసేన్ అంబేద్కర్ చేసిన కృషి ని వివరించారు. మెకానికల్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చెన్న కేశవ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది, ఆయన మన కు ఆదర్శం , యూనివర్సిటీ ఎస్సి,ఎస్టీ సెల్ సమన్వయ కర్త ఎస్సీ, ఎస్టి, సెల్ సమన్వయ కర్త డాక్టర్ . తూమాటి మాధవి కుమారి మాట్లాడుతూ అంబేద్కర్ ఆదర్శ వంత మైన వ్యక్తి అన్నారు. వారి జీవితవిశేషాలు పాఠ్య పుస్తకాలల్లో ఉన్నాయి. మనం చదివి, మంచి పౌరుడు గా ఎలా జీవించాలో మనం నేర్చుకుని తీరాలి అన్నారు.

# కార్మిక కుటుంబానికి అండగా రవీసింగ్..

### అన్యాయం జరిగిన కార్మికుడికి నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేసిన...
### -బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో ఎక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో గత కొన్ని నెలలుగా పని చేస్తున్న కార్మికుడు మితలేష్ సాహెూ కంపెనీలో పనిచేస్తుండగా అనుకోకుండా బొటనవేలు సగం కట్ కావడం జరిగింది. ఆ తర్వాత కంపెనీ యజమాన్యం అతనికి ట్రీట్మెంట్ చేయించి ఇంటికి పంపించడం జరిగింది.. కంపెనీ యజమాన్యం అతనికి తగిన నష్టపరిహారం ఇవ్వలేదని కార్మికులుకు ఎవరైతే మనకు న్యాయం చేస్తారు అని తెలుసుకొని వెంటనే కార్మిక నాయకుడు రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి అతనికి జరిగిన విషయం చెప్పడం జరిగింది, వెంటనే స్పందించిన రవిసింగ్ కంపెనీ కి బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికునికి రావలసిన 50వేల రూపాయలు రెండు నెలల జీతం అలాగే ట్రీట్మెంట్ ఖర్చు కంపెనీ యజమాన్యం భరించాలని చెప్పారు. కంపెనీ యజమాన్యం స్పందించి రవిసింగ్ చెప్పిన అన్నిటికీ ఒప్పుకొని కార్మికునికి రావలసిన నష్టపరిహారం 50వేల రూపాయలు రెండు నెలలు రెస్ట్ తీసుకోవాలని కంపెనీ యజమాన్యం తెలిపారు. వెంటనే కార్మికుని కుటుంబానికి రావాలసిన బకాయి డబ్బులు ఇప్పించి న్యాయం చేసిన -బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..

## ఘనంగా భారత రత్న డా. బిఆర్అంబేడ్కర్ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



భారత రత్న బాబా సాహెబ్ డా. బి ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా అశోక్ నగర్ చౌరస్తా లో మహనీయుని విగ్రహానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బి. ఆర్. అంబేద్కర్ ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారత రత్న వర్ధంతి సందర్భంగా బీజేపీ కామారెడ్డి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కౌన్సిలర్ లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శివాపూర్, కౌలాస్ (ఎస్.టీ) బాయ్స్ హాస్టల్ వార్డెన్నూ వెంటనే సస్పెండ్ చేయాలి

### విద్యార్థులకూ మెనూ ప్రకారం భోజనం కరువు,కుళ్ళి పోయిన కూరగాయలతో విద్యార్థులకూ భోజనం
### అందుబాటులో ఉండని వార్డెన్..
### ఈ వార్డెన్ స్థానంలో వర్కర్స్, వాచ్మోన్ల పెత్తనం
### ఇప్పటి అయినా జిల్లా ( ఎస్టి ) వెల్ఫేర్ అధికారులు స్పందిస్తారా..?
### ( టి.ఎన్.వి. ఎస్. ) జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ డిమాండ్..





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజక వర్గంశివాపూర్, కౌలాస్ గ్రామలలో ఉన్న (ఎస్.టీ) బాయ్స్ హాస్టలల్లో విద్యార్థులకూ మేనుప్రకారం నాణ్యమైన భోజనం పెడుతలేరని,నాణ్యత లేని భోజనం పెడుతున్నారని ( టి ఎన్ ఎస్ వి ) తెలంగాణ నవ నిర్మాణ విద్యార్థి సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరి సమావేశంలో మాట్లాడుతూ ఈ హాస్టలల్లో అందుబాటులో ఉండాల్సిన వార్డెన్ కేవలం వారానికి రెండు మూడు రోజులు మాత్రమే చుట్టం చూపోలా వస్తూ వెళ్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థులకూ వారానికి ఇచ్చే గ్రూడ్లు, స్నాక్స్ కూడ సారిగా అందించటం లేదని ఆయన వార్డెన్ మీద మండిపడ్డారు. మరియు ఈ వార్డెన్ స్థానంలో ఈ హాస్టలల్లో ఉన్న వర్కర్స్, వాచ్మేన్ ల పెత్తనం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఇదంతా ( ఎస్టి ) జిల్లా వెల్ఫేర్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే విద్యార్థులకూ అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అందుకని వెంటనే జిల్లా ఉన్నత అధికారులు,జిల్లా ( ఎస్టి ) వెల్ఫేర్ అధికారి స్పందించి ఈ వార్డెన్ నూ వెంటనే సస్పెండ్ చేసి పర్మినెంట్ వార్డెన్ నూ నియమించి విద్యార్థులకూ న్యాయం చేయాలని ఆయన అధికారులనూ కోరారు. లేని యెడల మా ( టి ఎన్ వి ఎస్ ) విద్యార్థి సంఘాం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ నూ ముట్టడించగలమని ఆయన తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయాలే ఆదర్శం...

### డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జగదీశ్వర్ గౌడ్
### వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి....

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని చందనగర్ డివిజన్ పరిధిలోని జి.హెచ్.ఎం.సి కార్యాలయం, హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్,మియపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఏ నగర్, మక్త, నడిగడ్డ తండా,సుభాష్ నగర్, హైదరనగర్ డివిజన్ పరిధిలోని హైదరనగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్,వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్,ఆర్.పి కాలనీ, కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్,మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్,కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ నందు ఏర్పాటు చేసిన అంబేద్కర్ 67 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ఈ కార్యక్రమంలో శేరి లింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
07-12-2023


## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం...

### జర్నలిస్టుల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడలో మహంకాళి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి కూకట్ పల్లి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన త్యాగాలను మరువలేమని కొనియాడారు. రాజ్యాంగ హక్కులను ప్రతి పౌరునికి అందే విధంగా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం పై వత్తిడి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జర్నలిస్టు సోదరులు జంగాల నాగార్జున, బత్తిని సుమన్, శ్యామ్ సుందర్ సీనియర్ జర్నలిస్టులు కొండల్ రెడ్డి, చేగురి మహేందర్, కళ్యాణ్ చక్రవర్తి, నవీన్, కిషోర్ చారి, నిమ్మల బలరాం, రంజిత్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు...

## కూకట్ పల్లి లో ఘనంగా డా.బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...

### అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన బండి రమేష్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జి బండి రమేష్ పాల్గొని అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అట్టడుగు వర్గాల కోసం అంబేద్కర్ చేసిన సేవ లను కొని యాడారు. ప్రతి ఒక్కరి గుండెల్లో అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రధానంగా కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్ మూసాపేట్ వై జంక్షన్ ఫతేనగర్ బోయిన్పల్లి మూసాపేట్ లోని పలు కాలనీలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం మహిళా నాయకురాలు పుష్పా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాకు అధ్యక్షులు నాగిరెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, మాజీ కౌన్సిలర్ కే రమేష్, రఘు, నయీమ్, రాజేష్, ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్ యాదగిరి, మల్లికార్జున యాదవ్,అప్పారావు, సంతోష్,శ్రీను, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

## తుఫాన్‌తో అతలాకుతలం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఏపీలో తీరం దాడిన మిగ్‌జాం తుఫాను రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలు, ఈదురుగాలులతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో ఆరుకాలం కష్టపడి రైతులు పండించిన పంటలు చేతికందే సమయంలో అందకుండా నీటి పాల య్యాయి. వాగులు, వంకలు, ప్రాజెక్టులు పొంగి ప్రవహిస్తు న్నాయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఖమ్మం జిల్లా రఘు నాథపాలెం, కారేపల్లి, కామేపల్లి, ముదిగొండ, నేలకొండపల్లి, ఎర్రు పాలెం మండలాల్లో కోసిన వరి పంట నీటమునిగింది. మొక్కజొన్న నేలకొరిగింది. కూసుమంచిలో దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ పరిశీలించారు. వైరా మండలంలో 6516 మంది రైతులకు చెందిన 9530 ఎకరాల్లోని వరి పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు నివేదిక ఇచ్చారు. ఏన్కూరు మండలంలో 2650 ఎకరాల్లో వరి, కొణిజర్ల మండలంలో 3760 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. సింగరేణి మండలంలో 2390 ఎకరాల వరి నష్టపోయారు. నేలకొండపల్లి మండలం చెరువుమాదారం గ్రామంలో మట్టిగోడలతో ఉన్న ఇంటి గోడ కూలడంతో ఇంట్లో నిద్రిస్తున్న నూకతోటి పుల్లారావు(45), లక్ష్మి(42) దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంతో పాటు ఎగువ ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్‌లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సీత వాగు, చిన్నగుబ్బలమంగి వాగు, తూరుబాక వాగు, పార్కెల వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. సున్నంబట్టి, బైరాగులపాడు గ్రామాల మధ్య రహదారి వరదతో నీట మునగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం, మొద్దుల గూడెం గ్రామాల మధ్య వాగు పొంగుతుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుర్రాలచెరువు గ్రామంలో ఓ రైతు కాకరకాయ తోట ఈదురుగాలులకు నేలకొరింది. పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి 8వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. అశ్వాపురం మండలం భీమవరం గ్రామానికి చెందిన బొల్లు ఉప్పలయ్య తన 40 గొర్రెలు, మేకలను సీతారాంపురం గ్రామంలో ఓ వ్యక్తి వద్ద ఉంచి పెంచుతుండగా.. పిడుగుపడి అవి మృత్యువాత పడ్డాయి. వరంగల్ జిల్లా నల్లబెల్లిలో చేతికందే సమయంలో వరి, పత్తి, మిర్చి నీటి పాలయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తిబుగ్గలు తడిసి ముద్దయిపోయి నల్లగా మారడంతో నాణ్యత తగ్గి తగిన గిట్టుబాటు ధర రాదని ఆందోళన చెందుతున్నారు. లక్షలు అప్పులు తెచ్చి వేసిన మిర్చి పంట చేతికొచ్చే సమయంలో తుఫానుతో నష్టపోతున్నామని, చేసిన అప్పులు ఎలా తీర్చుకోవాలని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వరంగల్ జిల్లా నడికూడ మండలంలోని 15 గ్రామాల్లో పత్తి దాదాపు 7,500 ఎకరాలు, మిర్చి 3,800 ఎకరాలు, వరి 6,500 ఎకరాల్లో పంట సాగు చేయగా.. తుఫాన్ ప్రభావంతో 40శాతం వరకు పంట నష్టం వాటిల్లినట్టు అధికారులు తెలిపారు. ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట్, మంగపేట మండలాల్లో కొన్నిచోట్ల వరి ధాన్యం కోసి కళ్ళల్లో అరవేగా అకాల వర్షాలతో తడిసి ముద్దయింది. జిల్లాలో వందల ఎకరాలకు పైగా వరి పంట నీట మునగగా, వేలాది బస్తాల వరి ధాన్యం కల్లాల్లో తడిసి ముద్దయింది. వందల ఎకరాల మిర్చి పంట కూడా తుఫాన్‌తో పూత ఖాతా రాలి రైతు నిరాశతో కుమిలిపోతున్నారు.

## 1997-98 లో తెలంగాణ ఉద్యమానికి పురుడుబోసిన

# విప్లవాల గడ్డ భువనగిరి

ప్రత్యేక తెలంగాణ స్వాభిమానానికి
ప్రతీక ప్రజల ఆకాంక్ష
మలిదశ భువనగిరి తెలంగాణ
ఉద్యమకారులను మరచిన తెలంగాణ ప్రభుత్వం
పెద్దమనుషుల ఒప్పందానికి ఆంధ్రులు అమలు
చేయక పోవడంతోనే తెలంగాణ ప్రాంత అన్ని
వర్గాలలో అసంతృప్తి
ప్రజల ఆకాంక్షలతోనే పుట్టుకొచ్చిన
ప్రజా ఉద్యమం ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం
2013 జూలై 31న
కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రకటన
సమైక్యాంధ్ర ఉద్యమం మళ్లీ రగిలింది
అంతరించిపోయింది.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరు దశాబ్దాల పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన, స్వాభిమానా నికి ప్రతీక, ప్రజల ఆకాంక్షతో పుట్టుకొచ్చిన ప్రజా ఉద్యమం సమైక్యాద్రుల ఐక్యతతో ఒక దశలో అంతరించిపోయింది. 1969లో అంతరించిపోయిన ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమం హైదరాబాద్ వరంగల్ మధ్యలో నెలకొని ఉన్న తెలంగాణ సాయుధ పోరాటాలకు అలనాడు కేంద్రంగా ఉన్న ఉద్యమాల ఖిల్లా భువనగిరి 8,9, మార్చ 1997-98లో కేంద్రంగా మారిన విషయం తెలిసిందే. తెలంగాణ వాదానికి దశాబ్దాలుగా జరుగుతున్న అన్యాయాలను, అసమానతలను, అధికారిక గణాంకాలతో, అన్ని రంగాలలో అనుభవం కలిగిన మేధావులు పరిశోదాత్మకమైన పత్రాలతో సభలు, సమావేశాలు, భువనగిరి ఇండియా మిషన్ పాఠశాల కాంపౌండ్ నాడు కేంద్రంగా మారింది. ఆ రోజుల్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిద్ధం చేసిన కరపత్రాలు ఉద్యమకారుల చేతుల్లో కనిపిస్తే కాల్చి వేసేందుకు అప్పట్లో వేలాదిమంది పోలీసులు భవనగిరిలో మొహరించిన విషయం ప్రజలకు తెలిసిందే, కేంద్ర రాష్ట్ర బలగాలు, ఇంటిలిజెన్సీ అధికారులతో భువనగిరి క్రిక్కిరిసి పోయి ఉండేది. అటువంటి పరిస్థితులను సైతం ఎదుర్కొన్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారులు తెలంగాణ ప్రజలకు జాగృతి పరిచేందుకు, చైతన్య వంతులుగా తీర్చిదిద్దెందుకు సమరశీల పాత్రను పోషించేందుకు విప్లవ కారుడు గదే ఇన్నయ్య, తెలంగాణ ప్రభాకర్, ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ సింహాద్రి యాదవ్, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, నీటిపారుదల శాఖ నిపుణులు విద్యాసాగర్ రావు, స్వతంత్ర సమరయోధులు జైని మల్లయ్య గుప్తా, ప్రతాప్ కిషోర్, పద్మనాభం, ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ పి ఎల్ విశ్వేశ్వర రావు, ఇటికాల పురుషోత్తం ,శివ సాగర్, పాశం యాదగిరి లతోపాటు గాన కోకిల బెల్లి లలిత, విద్యావంతులు సామ మల్లారెడ్డి, రావి సురేందర్ రెడ్డి, జిల్లా మహిపాల్ రెడ్డి న్యాయవాదుల పులి మామిడి బాలకృష్ణారెడ్డి, ఉద్యమకారులు భువనగిరి శ్రీనివాస్ నేత, పాత్రికేయులు ఖాజా మోహినోద్దిన్, అమ్జత్, సాల్వేరు వెంకటేశ్వరరావు, స్వతంత్ర సమరయోధుడు యాదగిరిగుట్ట సర్పంచ్ లక్ష్మి నరసయ్య, నీల గోపాల్, దయ్యాల బాల నరసయ్య, శ్రీనివాస చార్యులు ఇండియా మిషన్ కాంపౌండ్ లో ప్రతిరోజు 1. విద్యా దోపిడి, 2. తెలంగాణ ప్రజల బతుకులు జీవన విధానం,3. నీళ్ల దోపిడి, 4.అధికారాలు వ్యత్యాసాలు, 5.ఆర్థిక దోపిడీ దళిత బ్రతుకుల దోపిడీ, 6.రాజకీయం తెలంగాణ భాష భాషా సంస్కృతి, అను అంశాలపై నిర్వహించిన సదస్సును నాడు ప్రజాయుద్ధ నౌక, ఉద్యమకారుడు గద్దర్ ఆధ్వర్యంలో నాడు ప్రారంభించారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధనయే ధ్యేయంగా పలు రాజకీయ పార్టీల నాయకులు ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు




ఇంద్రారెడ్డి జై తెలంగాణ పార్టీ, దేవేందర్ గౌడ్ నవ తెలంగాణ ప్రజా పార్టీ, నాగం జనార్దన్ రెడ్డి తెలంగాణ నగారా సినీ నటి విజయశాంతి తల్లి తెలంగాణ అను పేర్లతో ఉద్యమకారులు నేతలు తెలంగాణ ఉద్యమాలనుఉద్యమాలను నిర్వహించారు. ఈ క్రమంలో 27 ఏప్రిల్ 2001న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాభిపతి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అతనికి మంత్రి పదవి ఇవ్వకపోవడం తో తన పదవులకు రాజీనామా చేయడమే గాక శాసన సభ సభ్యత్వానికి, ఈ విషయం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి ఉన్న సమయం లో ఉద్యమకారుడు గాదే ఇన్నయ్య, తన దగ్గరున్న ఉద్యమ సమాచారాన్ని అతనికి అందజేయడంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై తెలంగాణ రాష్ట్ర సమితి పేరిట రాజకీయ పార్టీని అప్పట్లో కెసిఆర్ ప్రారంభించాడు. అనంతరం ఈ పార్టీలన్నీ టిఆర్ఎస్ పార్టీలో అప్పట్లో వీలీన మైన సంగతి తెలిసి తెలిసిందే. అనంతరం ప్రొఫెసర్ కోదాడ రామ్, స్వతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ, మల్లెపల్లి లక్ష్మయ్య, లతో పాటు అనేకమంది ప్రొఫెసర్లు, విద్యావంతులు, ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాలు ముక్తకంఠంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ఉద్యమ నేతలు ఇచ్చిన పిలుపుమేరకు నిర్వహించిన చారిత్రాత్మకమైన మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె, సహాయ నిరాకరణ ఉద్యమం, పల్లె పల్లెకు వంట వార్పు వంటి ప్రజా పోరాటాలు, ప్రత్యేక కార్య చరణ ఉద్యమాలతో పాటు పల్లె పల్లెకు ఆటపాటతో నిర్వహించిన తెలంగాణ సాంస్కృతిక పాటలు ప్రజలను విచారింపజేయడంతో ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి నాంది పలికింది. 31 జూలై 2013న కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించడంతో సమైక్య ఆంధ్రప్రదేశ్ లో ఉద్యమం రగిలింది అంతరించిపోయింది. కానీ మలిదశ తెలంగాణ ఉద్యమానికి నాది పలికిన ఉద్యమాల గడ్డ భువనగిరి గడ్డలోని మలిదశ ఉద్యమకారులు ఉద్యమ కారులుగా ఇటువంటి ఆదరణకు నోచుకోకుండా మిగిలిపోవటం విశేషం.

# కేఆర్‌తోనే అన్ని వర్గాల జర్నలిస్టులకు న్యాయం

### తెలంగాణా మీడియా అకాడమీ రేసులో 'కెఆర్'

**ఈసారైనా మీడియా అకాడమీ చైర్మెన్ సామాన్యులకు దక్కేనా?**

**నిఖార్సయిన సీనియర్ పాత్రికేయుడిగా,ఎన్నికల విశ్లేషకుడిగా గుర్తింపు**

**చిన్న మధ్య శ్రేణి మీడియాలకు,అండగా,పాత్రికేయులకు గొంతుకగా ఉన్న కె.ఆర్**

**వివిధ పార్టీలు, పాత్రికేయ సంఘాల మద్దతు**


టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో జర్నలిజం అధోగతిపాల్కొంది. పాత్రికేయులంటే కనీస విలువ లేకుండా చేశారు. చిన్న, పెద్ద మీడియాలంటూ వివక్ష చూపెట్టారు. నిజాలు రాసే పాత్రికేయులుపై అక్రమ కేసులతో వేధించారు. సామాజిక మాధ్యమాల్లో జర్నలిస్టులపై బూతులతో దాడులకు దిగారు. అయితే ఎన్ని నిర్బంధాలు ఎదుర్కొన్నా పాత్రికేయులు తమ ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించారు. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఈ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాత్రికేయులకు అనేక హామీలు ఇచ్చారు.తాము అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. సరే కారణాలు ఏవైనా బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.దీంతో పాత్రికేయులందరిలో ఏదో ఆశ చిగురించింది. ఈ ప్రభుత్వ హయాంలోనైనా అర్హులైన జర్నలిస్టులందరికీ ఎలాంటి వివక్షత చూపకుండా, అక్రిడేషన్ అనే నిబంధనతో సంబంధం లేకుండా స్వంత ఇంటి కలను సాకారం చేస్తారని పాత్రికేయులంతా ఆశిస్తున్నారు.అయితే గత ప్రభుత్వంలో మాదిరిగా ఈ ప్రభుత్వంలో కూడా చిన్న,మధ్య పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు అన్యాయం చేస్తారా? అనే ప్రశ్న కూడా వస్తోంది.మళ్లీ ఇక్కడ కూడా లాబీయిస్టులు,కార్పొరేట్ మీడియాల్లో పనిచేసే పెద్ద జర్నలిస్టులుగా చెలామణీ అయ్యేవారికే మీడియా అకాడమీ చైర్మెన్ పదవి కట్టబెడతారా? అనే సందేహం పలువురిలో వ్యక్తమవుతోంది.చిన్న,మధ్య పత్రికల్లో పనిచేసే ప్రతీ పాత్రికేయులకు న్యాయం జరగాలంటే ఒక మూడేండ్లయినా ఈ పత్రికలు,మీడియాల్లో పనిచేస్తున్న పాత్రికేయులందరి తరపున కొట్లాడుతున్న నిఖార్సయిన జర్నలిస్టుకు మీడియా అకాడమీ చైర్మెన్ పదవి కావాలని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల్లో చర్చ మొదల్కొంది.ఈ సారి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ రేసులో సీనియర్ పాత్రికేయులు,డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు ఎం.కృష్ణా రెడ్డి ఉన్నట్లుగా చర్చ నడుస్తోంది.30 యేండ్లుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ నిఖార్సయిన పాత్రికేయుడిగా పేరు సంపాదించిన కృష్ణా రెడ్డికి మీడియా అకాడమీ చైర్మెన్ ఇవ్వడంలో తప్పేంటని పలువురు పాత్రికేయులు అంటున్నారు.ఎన్నో అగ్రశ్రేణి పత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవంతోపాటు తెలంగాణోద్యమ సమయంలో కార్పొరేట్ మీడియాలకు దీటుగా ఎన్నో చిన్న పత్రికలను స్థాపించి సంపాదకుడిగా వందలాది ఆలోచనాత్మక కథనాలు,సంపాదకీయాలతో తెలంగాణ ప్రజలను జాగృతం చేసి కె.ఆర్‌గా జర్నలిస్టులందరికి సుపరిచితుడే. అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా ప్రతీ వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు సాధించడంతోపాటు ఇతర సంక్షేమ ఫలాలు అందాలని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనే పాత్రికేయ సంఘాన్ని స్థాపించి వేలాదిమంది పాత్రికేయులను కూడగట్టి హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారు.క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పాత్రికేయుల మీద ప్రభుత్వం అనేక అక్రమ కేసులు బనాయించిన సందర్భంలో వారిపక్షాన నిలవడమేకాక ప్రభుత్వ నిర్భందాలను స్వయంగా ఎదుర్కొన్నారు.ఎన్ని నిర్భందాలు,బెదిరింపులు వచ్చినా నీతిగా,నిజాయితీగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ వందలాదిమంది జర్నలిస్టులకు జర్నలిజంలో మెళకువలు నేర్పుతూ వారికి ఉచితంగా పాత్రికేయ శిక్షణ ఇస్తున్నారు.క్షేత్రస్థాయిలోని ప్రజానాడిని అద్దంపట్టే కథనాలను ధైర్యంగా ప్రచురించి విశేష పేరు ప్రఖ్యాతులు సాధించిన కె.ఆర్‌కి ఈ సారి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ పదవి ఇస్తే తప్పకుండా ప్రతీ జర్నలిస్టుకు న్యాయం జరుగుతుందని ఆ దిశగా కొత్త ప్రభుత్వం ఆలోచించాలని పలువురు పాత్రికేయులు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ అగ్రనేతలను కలిసిన రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ,డిసెంబర్6 :** తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతున్నది. కాంగ్రెస్ హైకమాండ్ నుంచి పిలుపు రావడంతో బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి.. వరుసగా అగ్ర నేతలతో భేటీ అవుతు న్నారు. ఇవాళ ఉదయం కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికా ర్జున ఖర్గే, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. కాంగ్రెస్ గౌరవాధ్యక్షురాలు సోనియాగాంధీ, అగ్ర నేత రాహుల్‌గాంధీ, పార్టీ జాతీయ కార్యదర్శి ప్రియాంకా గాంధీలతో ఆయన సమావేశమయ్యారు. తనను సీఎల్పీ నేతగా ప్రకటించిన నేపథ్యంలో వారికి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రేపు (గురువారం) హైదరాబాద్‌లో జరగబోయే తన ప్రమాణస్వీకా రానికి వారిని ఆహ్వానించారు. అదేవిధంగా రాష్ట్రంలో మంత్రివర్గం కూర్పు, ఇతర అంశాలపై కూడా రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్ నేతలతో చర్చించారు. గురువారం రాష్ట్ర రాజధానిలోని ఎల్బీ స్టేడి యంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నా రు. ఆ మేరకు రాష్ట్రంలోని ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



## గాంధీభవన్ ద్వారా పలువురికి ఆహ్వానాలు

**హైదరాబాద్,డిసెంబర్6 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఆహ్వానపత్రాలను గాంధీభవన్ సిద్ధం చేసింది. అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ ముఖ్య నేతలకు గాంధీభవన్ ఆహ్వానాలు పంపింది. రాష్ట్రంలోని అన్ని పార్టీల అధ్యక్షులకు, కొత్తగా ఎన్నికైన 119 మంది ఎమ్మెల్యేలకు సైతం ఇన్విటేషన్లు ఇవ్వనున్నారు. మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలకు సైతం ఆహ్వానాలు పంపనున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని జిల్లాల డీసీసీ అధ్యక్షులకు సైతం ఆహ్వానాలు అందించింది.

## సారీ..సర్ క్షమించండి
## గూమూత్ర వ్యాఖ్యలపై డిఎంకె ఎంపి

**న్యూఢిల్లీ,డిసెంబర్6 :** ఉత్తరాది రాష్ట్రాలను 'గోమూత్ర' రాష్ట్రాలంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన డీఎంకే ఎంపీ డీఎన్‌వీ సెంథిల్ కుమార్ పార్లమెంటుకు బుధవారంనాడు క్షమాపణ చెప్పారు. తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేశారు. రికార్డుల నుంచి తన వ్యాఖ్యలను తొలగించాల్సిందిగా సభాపతిని కోరారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన రెండు బిల్లులపై లోక్‌సభలో మంగళవారంనాడు జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ గెలిచిన రాష్ట్రాలు హిందీ బెల్ట్‌లో ఉన్నవేనని, వీటిని సహజంగా గోమూత్ర రాష్ట్రాలుగా పిలుస్తామని అన్నారు. బీజేపీ దక్షిణాదికి రాలేదని, అక్కడ ఎలాగూ అడుగు మోపలేరు కాబట్టి ఆయా రాష్ట్రాలను కేంద్ర పాలిత రాష్ట్రాలు చేస్తారనడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదన్నారు. లోక్‌సభలో ఆయన చేసిన వ్యాఖ్యలపై అటు బీజేపీ సభ్యులు మండిపడగా, డీఎంకే భాగస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ సైతం క్షమాపణ చెప్పాలని ఆయనకు సూచించింది. ఈ నేపథ్యంలో సెంథిల్ కుమార్ లోక్‌సభలో క్షమాపణలు తెలిపారు. నిన్న సభలో చేసిన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేసినవి కావు. అయితే తన వ్యాఖ్యలు కొందరు వ్యక్తులు, వర్గాల ప్రజల మనోభావాలను గాయపరిచి ఉంటే వాటిని ఉపసంహరించుకునేందుకు సిద్ధంగా ఉన్నాను. నేను చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నారు. నా వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తున్నాను' సెంథిల్ కుమార్ లోక్‌సభకు తెలిపారు. లోక్‌సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన సెంథిల్ కుమార్‌ను డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మందలించినట్టు ఆ పార్టీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. బహిరంగ వ్యాఖ్యలు చేసేటప్పుడు హుందాగా వ్యవహారించాల్సిన అవసరాన్ని పార్టీ పదేపదే చెబుతుంటుందని తెలిపింది. 'ఇండియా' బ్లాక్ కూటమిలో ఉన్న పలువురు నేతలు కూడా డీఎంకే ఎంపీ వ్యాఖ్యలను ఖండించాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఇష్టానికి అనుగుణంగా ఓటు వేస్తారని, వారిని తక్కువ చేసి మాట్లాడటం సరికాదని పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ వ్యాఖ్యానించారు. సెంథిల్ కుమార్ తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పి, వాటిని ఉపసంహరించుకోవాలి కాంగ్రెస్ లోక్‌సభ సభ్యుడు కార్తీ చిదంబరంలో మరో ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కెసిఆర్ సింహంలా మళ్లీ వస్తారు
## కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

**జనగామ,డిసెంబర్6 :** తాజా ఫలితాలతో కుంగిపోవాల్సిన పనిలేదని, కెసిఆర్ సింహంలా విజృంభిస్తారని మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మనం తలచుకుంటే ఈ సర్కార్ ఎంత అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గందరగోళంలో ఉన్నారని, బీఆర్ఎస్ సర్కార్ రావడం పెద్ద ఇబ్బంది కాదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ సింహంలా బయటకు వస్తారు. సమయం చెప్పలేము. బీఆర్ఎస్ పార్టీకి 39 సీట్లు వచ్చాయి, మా మిత్రులు ఎంఐఎం పార్టీకి 8 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకంగా ఉన్న బీజేపీ పార్టీ సీట్లను, కొందరు అసంతృప్తులను కూడా కలిపితే 56 సీట్లవుతాయి. సింహం రెండడుగులు వెనక్కి వేస్తోందంటే... వేటకు సిద్ధమైనట్టే. కేసీఆర్ అనే సింహం త్వరలోనే బయటకు వస్తుంది. ఎవరూ అధైర్యపడొద్దు' అని కడియం శ్రీహరి ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఈ ఫలితాలు స్పీడ్ బ్రేకర్ మాత్రమే
## ప్రజలు పార్టీని, కెసిఆర్‌ను వదులుకోరు: కెటిఆర్

**రాజన్న సిరిసిల్ల,డిసెంబర్6:** తెలంగాణకు ఉన్న ఏకైక గొంతు కేసీఆర్, బీఆర్ఎస్.. ఆ రెండింటిని ప్రజలు వదులుకోరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇది తాత్కాలిక స్పీడ్ బ్రేకర్ మాత్రమే.. ఇది స్వల్ప కాలం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేటీఆర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో అనుకోని ఫలితాలు రావడం సహజం.. నిరాశ పడాల్సిన అవసరం లేదన్నారు. తమ పార్టీ పుట్టిందే పోరాటాల నుంచి, పోరాటాలు తమకేం కొత్త కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన మాట్లాడుతాం అని చెప్పారు. పవర్ పాలిటిక్స్‌లో అధికారం రావడం పోవడం సహజం. ప్రజలు మనకు కూడా రెండు సార్లు అవకాశం ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రలో కూడా రాణిస్తాం. సిరిసిల్లలో ఓటుకు డబ్బులు, మందు పంచనని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాను అని కేటీఆర్ తెలిపారు.

## పివోకే ఎప్పటికీ మనదే

(మొదటిపేజీ తరువాయి)



తీసుకురావడమే రాజ్యాంగ మూల సూత్రమని పేర్కొన్నారు.దేశంలో 1980 దశకంలో ఉగ్రవాదం తీవ్రంగా పెరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. దేశంలో ఓ భాగాన్ని ఆక్రమించుకుని అక్కడి ప్రజలను నిరాశ్రయుల్ని చేశారని మండిపడ్డారు. కశ్మీరీ పండిట్‌లు తమ సొంత దేశంలో శరణార్థులుగా బతికాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం 46,631 కుటుంబాలు, 1,57,968 మంది తమ సొంత స్థలాలను వదిలి వచ్చారని తెలిపారు. ప్రస్తుత బిల్లులతో వారందరికి హక్కులు కల్పించబడతాయని చెప్పారు. కశ్మీర్‌పై పాకిస్థాన్ 1947లో దాడి చేసింది. ఆ సమయంలో దాదాపు 31,789 కుటుంబాలు నిర్వాసితులయ్యాయి. 1965, 1971 యుద్ధాల సమయంలో 10,065 కుటుంబాలు వలసబాట పట్టాయి. 1947, 1969, 1971 యుద్ధాల్లో మొత్తం 41,844 కుటుంబాలు శరణార్థులుగా తరలివచ్చాయి. ఈ బిల్లు ఆ ప్రజలకు హక్కులు కల్పించడానికి వచ్చిందే' అని అమిత్ షా అన్నారు.

# ఎల్బీ స్టేడియంలో సిఎం ప్రమాణ స్వీకారోత్సవం

- ఏర్పాట్లపై సిఎస్ శాంతికుమారి ఉన్నతస్థాయి సమీక్ష
- ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలకు ఆదేశం



**హైదరాబాద్,డిసెంబర్6 :** ఎల్‌బీస్టేడియంలో గురువారం సిఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి, మంత్రి మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించి ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ సచివాలయంలో సమావేశం నిర్వహించి సమీక్షించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సి.ఎస్ కోరారు. ప్రమాణస్వీకారానికి వచ్చే వారికి తగిన బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. అగ్నిమాపక యంత్రాలు, అగ్నిమాపక శకటాలను వేదిక వద్ద ఉంచాలి. వేదికను శుభ్రపరచడం, త్రాగు నీరు ఫాగింగ్ చేయడం వంటివి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. ఎల్బీ స్టేడియం వద్దకు వెళ్లే రహదారుల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. అదేవిధంగా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ రవిగుప్తా, హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్యా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, ప్రిన్సిపల్ సెక్రటరీలు ఓ రిజ్వీ, శైలజా రామయ్యర్, గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్, సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ శ్రీనివాస్ రాజు, కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. తరవాత ఏర్పాట్లపై సీ.ఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో ఎల్.బి. స్టేడియంలో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి డీజీపీ రవిగుప్తా, అడిషనల్ డీజి లు సీ.వి.ఆనంద్, శివధర్ రెడ్డి, నగరపోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్యా, ముఖ్య కార్యదర్శులు శైలజా రామయ్యర్, రిజ్వి, జలమండలి ఎం.డి దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, సమాచార శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, రాజ్ భవన్ కార్యదర్శి సురేంద్రమోహన్ , వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు మల్లు రవి, వెం నరేందర్ రెడ్డి,అంజన్ కుమార్ యాదవ్, శ్రీమతి మున్నీ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, ఇతర ప్రముఖులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు, స్టేడియంలో మంచినీటితోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొంటున్నారని, వారికి ప్రత్యేకంగా గ్యాలరీలతోపాటు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. వాహనాల పార్కింగ్, బందోబస్త్ లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.









## రేవంత్‌రెడ్డి ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

గాంధీలను కూడా ప్రత్యేకంగా కలిసి ఆహ్వానం పలికారు. మరోవైపు క్యాబినెట్ కూర్పుపై చర్చ జరగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ లీ తెలిపారు. ఇదిలావుండగా రేవంత్ ప్రమాణస్వీకారానికి సంబంధించి ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రమాణస్వీకార కార్యక్రమ ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరుకావాలంటూ ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి.. రేవంత్ ఆహ్వానం పంపారు. ఆయనతోపాటు ఏఐసీసీ నేతలు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలు రాష్ట్రాల సీఎంలు, మాజీ సీఎంలు, వివిధ రాజకీయ పార్టీల నేతలకు టీపీసీసీ ఆహ్వానాలు పంపింది. వీరిలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ఏపీ సీఎం వైఎస్ జగన్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తదితరులు ఉన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను రేవంతే స్వయంగా వెళ్లి ఆహ్వానించారు. వారితో



పాటు కాంగ్రెస్ గెలుపులో కృషి చేసిన కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తదితర మంత్రులను ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆహ్వానించారు. వీరితోపాటు హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకూ టీపీసీసీ ఆహ్వానం పంపింది. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, కంచె ఐలయ్యతో పాటు వివిధ కుల సంఘాల నేతలు, సినీ ప్రముఖులకు ఆహ్వానాలు వెళ్లాయి.

## తొలి హామిని నిలబెట్టుకుంటున్న రేవంత్

- దివ్యాంగురాలికి తొలి ఉద్యోగం
- ఎల్బీ స్టేడియంలోకి రావాలని ఆహ్వానం

హైదరాబాద్,డిసెంబర్6 : తెలంగాణలో తొలి ఉద్యోగం నాకే రాబోతున్నందుకు సంతోషంగా ఉంది. రేవంత్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్నారు. గాంధీ భవన్ వెళ్లినప్పుడు ఆయన నాకు ఉద్యోగం ఇస్తామని మాట ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ ఆయన నెరవేరుస్తుండడం హ్యాపీగా ఉందని దివ్యాం గురాలు రజిని ఆనందం వ్యక్తం చేశారు. అధికారంలోకి గనుక వస్తే.. అంటూ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో సర్కార్ ఏర్పాటు అవుతున్న తరుణంలో వాటిని నెరవేర్చేందుకు సిద్ధమై పోయింది. రేపు డిసెంబర్ 7న ఎల్బీ స్టేడియంలో రేవంత్ ప్రమాణం ముఖ్యమంత్రిగా చేయనున్నారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీ హామీలు నెరవేర్చడంపైనా ఆయన స్పష్టమైన ఒక ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే.. తొలి ఉద్యోగం కూడా ఎవరికి ఇవ్వాలనే దానిపై ఓ క్లారిటీతో ఉన్నారు.తెలంగాణ కాంగ్రెస్ పాలనలో తొలి ఉద్యోగం రజినీ అనే యువతికి దక్కనుంది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేయాలని అధికార యంత్రాంగాన్ని రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. తొలి ఉద్యోగం రజినీకి ఇస్తాం అని స్వయంగా ప్రకటన చేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడా గ్యారెంటీని నెరవేర్చేందుకు రెడీ అయిపోయారు. అక్టోబర్ 17వ తేదీన.. నాంపల్లికి చెందిన రజిని అనే ఓ దివ్యాంగురాలు గాంధీభవన్‌కు వెళ్లి రేవంత్‌రెడ్డిని కలిశారు. రజిని రెండేళ్ల క్రితం పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని ఉద్యోగం కోసం వెతుకుతోంది. పీజీ చేసిన తనకు ఇటు ప్రభుత్వంలోనూ అటు ప్రైవేటులోనూ ఉద్యోగం రావట్లేదని తన బాధను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి చెప్పింది. అప్పుడు రేవంత్ రెడ్డి .. 'కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొదటి ఉద్యోగం నీకే ఇస్తాం. డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సీఎం ప్రమాణ స్వీకార సభ ఉంటుంది.

# ప్రజలంతా ప్రమాణ కార్యక్రమానికి రండి



### ప్రజలకు బహిరంగ పిలుపునిచ్చిన రేవంత్

**హైదరాబాద్,డిసెంబర్6 :** కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రజలంతా రావాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల పోరాటం, అమరుల త్యాగం, సోనియాగాంధీ ఉక్కు సంకల్పంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అందరి ఆకాంక్షలు నెరవేర్చే ఇందిమ్మ రాజ్య స్థాపనకు సమయం ఆసన్నమైనదని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య, పారదర్శక పాలన అందించేందుకు బలహీన వర్గాలు, దళిత, గిరిజన, మైనారిటీ, రైతు, మహిళ, యువత్ సంక్షేమ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు మీ అందరి ఆశీస్సులతో 2023 డిసెంబర్ 7న, మధ్యాహ్నం 1.04 గంటలకు హైదరాబాద్ ఎల్బీ సేడియంలో ప్రజా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయబోతోందని రేవంత్ తెలిపారు. ఈ మహోత్సవానికి అందరికీ ఇదే ఆహ్వానం అంటూ రేవంత్ లేఖ రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో అధికారులు ఎల్బీ స్టేడియంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రేపటి సభలో మూడు వేదికలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన వేదికపై రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారు. లెఫ్ట్ సైడ్ 63 సీట్లతో ఎమ్మెల్యేల కోసం ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తున్నారు. రైట్ సైడ్ వీవీఐపీల కోసం 150 సీట్లతో వేదిక సిద్ధం చేయనున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా 500 మందితో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు. గోండు, డప్పు, ఒగ్గు, బోనాలు, షేరీ బ్యాండ్ కళాకారులతో రేవంత్ రెడ్డికి స్వాగతం పలకనున్నారు. అమరవీరుల కుటుంబాల కోసం 300 సీట్లతో ప్రత్యేక గ్యాలరీ సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ మేధావులు, ఉద్యమకారుల కోసం 250 సీట్లతో మరో గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నారు. ముప్పై వేల మంది సాధారణ ప్రజలు కూర్చొనే విధంగా ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. స్టేడియం బయట వీక్షించేందుకు భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066